ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం

TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 352 విజయవాడ, జూన్ 25, 1969 బుధవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా	పోస్టు ద్వారా
	రూ. పై.	రూ. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ-2

హైదరాబాద్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు సైనికుల సహాయం

ఆబిడ్స్‌లో హోటల్ పై ప్రదర్శకుల దాడి సందర్భంలో బాష్పవాయు ప్రయోగం

ముషీరాబాద్ జైలులో గాలిలోకి కాల్పులు

సత్యాగ్రహులకు, ఖైదీలకు మధ్య సంఘర్షణ

ఫలితంగా 70 మందికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" వరిపిరి) హైదరాబాద్, జూన్ 24—

ఆబిడ్స్ ప్రాంతంలో తెలంగాణా ప్రజాసమితి సామూహిక సత్యాగ్రహం సందర్భంలో హింసాయుత చర్యలు జరగడంతో శాంతి భద్రతల పరిరక్షణకు సైన్యాన్ని పిలిపించవలసి వచ్చింది.

ముషీరాబాద్ జైలులో తెలంగాణా సత్యాగ్రహులకు, ఇతర ఖైదీలకు మధ్య నేటి సాయంత్రం ఘర్షణ జరిగిన సందర్భంలో దానిని అదుపులోకి తీసుకొని రావడానికి పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు.

ఒక హోటల్‌కు నిప్పుపెట్టడానికి పెద్ద జనసమూహం ప్రయత్నించగా పోలీసులు అవేక్ వర్యాయాయి బాష్పవాయు ప్రయోగించారు. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాలేదు. ఈ సందర్భంలో ప్రదర్శకులు రాళ్ళవర్షం కూడ కురిపించారు. అసిస్టెంట్ పోలీసు కమిషనర్‌కు కూడ రాళ్ళదెబ్బలు తగిలాయి.

హోటలులోని కుర్చీలు, ఇతరసామగ్రిని ప్రదర్శకులు బయటకి తీసుకువచ్చి తగులబెట్టారు. దాని ప్రక్కనే వున్న మరొక హోటల్ పైబడ దాడిచేయడానికి ప్రదర్శకులు ప్రయత్నించారు.

ఈ ప్రయత్నాన్ని పోలీసులు సమ్ము చేశారు దానితో రెచ్చిపోయిన జనసమూహం సర్కిళ్ళకు చెందినజీపులు విప్పు అంటించారు. మంటలను ఆర్పడానికి వచ్చిన అగ్నిమాపక ఇంజిన్‌ను కూడా ప్రదర్శకులు నష్టపరచారు

ముషీరాబాద్ జైలులో గాలిలోకి కాల్పులు

అయిదువందలమందికి మాత్రమే చోటుగల ఈ జైలులో 11 వందలమంది ప్రత్యేక తెలంగాణా సత్యాగ్రహులను, రెండు వందలమంది ఇతర ఖైదీలను వుంచడం వల్ల, అన్నపానాదుల సౌకర్యాలు సరిగా లేనందువల్ల సత్యాగ్రహులకు, ఖైదీలకు మధ్య నేటి సాయంత్రం పద్దు గంటల నుంచి రెండు గంటలపాటు సంఘర్షణ జరిగింది.

వీరిని అదుపులోకి తీసుకొనివెళ్ళడానికి జైలులో పోలీసులు రెండుపర్యాయాలు గాలిలోకి కాల్పులు జరిపి, లాఠీఛార్జి చేశారు.

ఈ సంగతి 70 మందికి గాయాలు తగిలినవి. అందులో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

ఈ సంఘటనలు తెలిసిన వెంటనే వేలాది ప్రజలు జైలు బయట గుమిగూడి ఆందోళన చేయుచున్నారు. వారిని సమాధాన పరచడానికి ప్రజాసమితి నాయకులు యత్నమత్నపై పోతున్నారు.

సమితి నాయకులు శ్రీ టి. అంజయ్య, శ్రీ మాజీక్‌రావు జైలులో ప్రవేశించి సత్యాగ్రహులను శాంతపరచడానికి ప్రయత్నించారు.

ఈ సంఘటన తెలిసిన వెంటనే ప్రజాసమితి అధ్యక్షులు డాక్టర్ చెన్నారెడ్డి జైలు లోని అధ్వాన్న స్థితి గురించి రాష్ట్రగవర్నర్‌కు నివేదించారు.

ప్రజాసమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. బి. గిరి జైలు బయట నిలబడి గుమిగూడిన ప్రజలను శాంత పరచడానికి ప్రయత్నించారు.

జైళ్ళలో ఇంత జరిగినా, పరిస్థితులు గమనించడానికి జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శ్రీనివాసన్ ముషీరాబాద్ జైలుకు రాలేదని సమితి నాయకులు ఫిర్యాదు చేశారు.

సంపూర్ణ జరిగిన వెంటనే సత్యాగ్రహులను బయట తిరుగ నీయకుండా ఎక్కడి వారి అక్కడే గదుల్లో బంధించడం జరిగింది. గదులన్నీ కిక్కిరిసి పోయి వున్నాయి.

వారు అనుభవిస్తున్న అమానవ పరిస్థితి గురించి శ్రీ మాజీక్‌రావు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

జైళ్ళుగా మారిన స్కూళ్ళు

జైళ్ళువాలక విన్న ఈ రోజు అరెస్టు కాబడిన వేలాది సత్యాగ్రహులను బంధించడానికి సిటీ కాంతివి జైలుగా మార్చారు. అనేక స్కూళ్ళనుకూడా జైళ్ళుగా మార్చారు.

ముషీరాబాద్ జైలులో సత్యాగ్రహులకు తిండి తిప్పలు ఈ రోజు దొరకడం లేదని తిండి తిప్పలు వున్న ఖైదీలకు లభించిన పొరక్కాలు కూడా వీరికి లభించడం లేదని. అందుకనే ఖైదీల వల్ల వారిలో తీవ్రమైన ద్వేషభావం పెరిగిపోయిందని చెప్పబడుతోంది.

అసలు సంపూర్ణ ఎలా ప్రారంభమైందో ఎందుకు ప్రారంభమైందో సరిగా చెప్పలేకపోతున్నారు. పూర్తివివరణ జరిపితేనేగాని సరిగా తెలియవచ్చేలా లేదు.

ఒక సత్యాగ్రహికి కత్తిపోట్లు

ఒక సత్యాగ్రహికి కత్తిపోటు తగిలింది.

ఖైదీలు లాఠీలు, రాళ్ళు, మండే కొరివి కర్రలు ఉపయోగిస్తూ సత్యాగ్రహులను ఎదుర్కొన్నారు.

సత్యాగ్రహులు బ్లేడులను అయుధాలుగా వుపయోగించారట.

(మిగతా 4 వ పేజీలో)



ప్రతిష్టంభన

రాష్ట్రంలో త్వరలో రాష్ట్రపతి పాలన

తెలంగాణా సమస్య విషయమై చర్చలుకూడా కొనసాగగలవని డాక్టర్ చెన్నారెడ్డి విశ్వాసం

కేంద్ర నాయకత్వం పరిస్థితిని గుర్తించినదని, త్వరలో నిర్ణయం గైకొనగలదని వివరణ

("ఆంధ్రజ్యోతి" వరిపిరి) హైదరాబాద్, జూన్ 24—

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టగలరని, తెలంగాణా సమస్యగురించి సంభాషణలు కొనసాగగలవని తాను విశ్వసిస్తున్నట్టు తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి చెప్పారు.

ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే పత్రికలవారితో మాటాడుతూ సంభాషణలు నిలిచిపోయే ప్రశ్న లేదని ఆయన అన్నారు.

"పరిస్థితి అదుపు తప్పిపోతూవుంటే వారు ప్రశాంతంగా ఎలా వుండగలరు, తెలంగాణా ప్రాంతంనుంచి వారి బాధ్యతలను వదులుకొనజాలరు" అని ఆయన అన్నారు.

కేంద్ర నాయకత్వం పరిస్థితిని అవగాహన చేసుకున్నదని. త్వరలోనే ఒక నిర్ణయం గైకొనగలదని భావిస్తున్నానని ఆయన చెప్పారు.

తెలంగాణాలో పరిణామాలను గురించి తాను, శ్రీ కొండాలక్ష్మణ్ కేంద్ర నాయకులకు వివరించామని, అగు చర్య గైకొనవలసిందిగా కోరామని డాక్టర్ రెడ్డి అన్నారు.

రాష్ట్రపతిపాలన విధించడం ఒక అదనంగా మారగలదని కేంద్ర నాయకత్వం ఆందోళనపడవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.

అబిడ్స్‌రోడ్డులో సంఘటన

అబిడ్స్‌రోడ్డులో ఒక హోటలు ముందు జరిగిన సంఘటనను గురించి ప్రస్తావిస్తూ అట్టి కవ్వింపు చర్యలవల్ల సంభవించే హింసాత్మక సంఘటనలకు సమైక్యతావాదులని పిలువబడేవారేకాక ముఖ్యమంత్రి కూడా బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన హెచ్చరించారు.

అరెస్టు అయిన సత్యాగ్రహులను వుంచడానికి రాష్ట్రప్రభుత్వం తగుఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు.

ముషీరాబాద్ జైలులో సత్యాగ్రహులపై లాఠీఛార్జి జరపడం తరచు చాలా బాధాకరంగా వున్నదని పేర్కొంటూ, ఇట్టి చర్యలు ముమ్మందు జరగకోవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

"ఆంధ్రులపై దాడి చేయకండి"

తెలంగాణా ఆందోళనకారులు శాంతియుతంగా వెళగాలని, ప్రయివేట్ బస్సులపైన, వ్యక్తులపైన, ముఖ్యంగా ఆంధ్రులపైన దాడిచేయరాదని డాక్టర్ చెన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

పరిస్థితి అదుపు తప్పడానికి ముందు,

(మిగతా 4 వ పేజీలో)

దక్షిణ యెమెన్ నూతన ప్రధాని

ఏడెన్, జూన్ 24— దక్షిణ యెమెన్ సీవుల్స్ రివల్లిక్‌కు మహమ్మద్ అలీహైథామ్ ప్రధానిగా నియమితులయ్యారు.

శ్రీ సంజీవరెడ్డితో ముఖ్యమంత్రి సుదీర్ఘ చర్చలు

హైదరాబాద్, జూన్ 24— ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం ఇక్కడ "లేక్ వ్యూ" అతిథి గృహంలో లోకసభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డిని కలుసుకొని, దాదాపు నూరు నిమిషాలపాటు ఆయనతో చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి తర్వాత గవర్నర్‌ను కలుసుకున్నారు.

మాజీ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి కూడా నేడు శ్రీ సంజీవరెడ్డితో సమావేశం జరిపారు.

జీపు ప్రమాదంలో శ్రీ వెంకటస్వామి ప్రభృతులకు గాయాలు

హైదరాబాద్, జూన్ 24— ముషీరాబాద్ సెంట్రల్ జైలు ఎదుట నేటి రాత్రి ఒక జీపు తగ్గించిందుకు కాగా అందులో ప్రయాణం చేస్తున్న సుమారు 15 మందికి గాయాలు తగిలినవి.

గాయాలు తగిలిన వారిలో పార్లమెంటు సభ్యులు శ్రీ జి. వెంకటస్వామి, ఒక అర్జీదారు కూడా వున్నారు.

జీపుపై కొందరు వ్యక్తులు రాళ్ళు విసిరినారని, అందువల్ల డ్రైవరుకు జీపు స్వాధీనం తప్పగా అది తిల్కిందులైందని తెలుస్తున్నది.

గాయాలు తగిలిన వెంటనే శ్రీ వెంకటస్వామి స్పృహ కోల్పోయారు.

శ్రీ వెంకటస్వామిని ఉస్మానియా ఆస్పత్రిలో నేటి రాత్రి చేర్చారు.

మూడురోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల జూన్ 21 వ తేదీ రాత్రి రెండు ఇళ్ళు కూలిపోగా ఒక వృద్ధురాలు మరణించి నట్లు, ముగ్గురు గాయపడినట్టు సంగారెడ్డి వార్త.

జపాన్ చక్రవర్తితో శ్రీమతి గాంధి సమావేశం

ప్రధాన మంత్రి ఇసాకు సాటోతో చర్చలు

టోక్యో, జూన్ 24—

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు జపాన్ చక్రవర్తి హిరాహిటో, చక్రవర్తిని, నాగనోను కలుసుకుని తన గౌరవార్థం వారు చేసిన విందుకు హాజరయారు.

టోక్యో నగరానికి మధ్యలో వున్న చక్రవర్తి నివాసభవనానికి ఆమె రాగానే చక్రవర్తి దంపతులు ఆమెకు స్వాగతం చెప్పారు.

కుశల ప్రశ్నల అనంతరం కొద్దిపాటి సంభాషణ జరిగిన తదుపరి చక్రవర్తి కుటుంబానికి సంబంధించిన ప్రముఖులతో కలసి ఆమె తన గౌరవార్థం ఏర్పాటుచేయబడిన విందుకు హాజరయారు.

విందు చాల నిరాడంబరంగా జరిగింది. ప్రసంగాలుగాని, ప్రత్యేక ఉత్సవాలుగాని లేవు.

విందు అనంతరం శ్రీమతి గాంధి రాకుమారుడు అకిహిటో, రాకుమారితో కలసి అక్కడ నుంచి వెళ్ళారు.

శ్రీమతి గాంధి వెంట టోక్యోలోని భారత రాయబారి శ్రీ ఎస్. కె. జెర్రీ అపి క్యాంపులోని ఇతర సభ్యులు వున్నారు.

తాను చక్రవర్తి ఇష్టాగోష్టిగా మాటాడుకున్నామని పత్రికా కార్యాలయంలో హిరోహిటో చదువు దగ్గర నుంచి పెళ్ళివివరాలు తమ సంభాషణలో ప్రస్తావనకు వచ్చినవని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

విందు అనంతరం శ్రీమతి గాంధి, ప్రధాన మంత్రి శ్రీ ఇసాకు సాటో రెండు గంటలసేపు చర్చలు జరిపారు

నేటి ఉదయం శ్రీమతి ఇందిరాగాంధి భారత రాయబార కార్యాలయం వద్ద జరిగిన పన్నాన సభ వందర్యంగా జపాన్‌లో వుంటున్న రెండు వందల మంది భారతీయులను కలుసుకున్నారు.

ప్రభుత్వ అతిథి గృహంవద్ద 25 మంది జపాన్ మహిళలు తన గౌరవార్థం ఏర్పాటు చేసిన తేనీటి విందుకు కూడా ఆమె హాజరయారు.

నేటి రాత్రి ఆమె సాటో ఇచ్చే విందుకు హాజరవుతారు.

జపాన్‌లోని భారతీయులకు ఇందిరా గాంధి సందేశం

జపాన్ ప్రజల నుంచి తమకు వీలయినంత వరకు నేర్చుకోవాలని జపాన్‌లోని భారతీయులకు శ్రీమతి గాంధి సలహా ఇచ్చారు.

భారత రాయబార కార్యాలయం వద్ద సమావేశమైన జపాన్‌లోని భారతీయులతో

(మిగతా 4 వ పేజీలో)

FREE BOARDING & LODGING

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు

కావలి (పోస్టు) - నెల్లూరు జిల్లా.

Recognised by the Govt of A. P.

మోటారు మెకానిజం 1 సంవత్సరము

వయస్సు 13 సం. నుండి 18. లు అధిక వయస్సుగలవారి నివదుమై డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హైదరాబాదువారి ఉత్తర్వులకు లోబడి ప్రత్యేక పరిస్థితులలో ప్రవేశము లీయబడును శిక్షణ విజయవంతముగా పూర్తి చేసినవారు, ఆర్. టి. సి. లను అన్ని గవర్నమెంటు వర్క్సు షాపులలను మెకానిక్స్ ఉద్యోగములకు అర్హులగుదురు. 20 సంవత్సరముల లోపు వయస్సుగల వారికి ఉచిత భోజనవసతి సౌకర్యములు యీయబడును. అపి శేషమును మరియు ప్రాస్పెక్టస్ కావలసినవారు పై అడ్రసుకు రూ. 2 లు ఎం. ఓ. చేసి పొందవచ్చును. తమ దరఖాస్తులు 5-7-69 తేదీ లోగా పంపుకొనవలెను.

—ఎస్ కృష్ణమూర్తి, కరస్పాండెంటు.



తాజ్ మహల్ సిగరెట్లు సమ్మిళితం చేయబడినాయి. మీకు మూడు విధాల సంతృప్తి కొరకు విశిష్టమైన పొగాకులలో విస్తారంగా నుండే సువాసన, క్రొత్తదనం, కమ్మదనం మీకు చేకూరుస్తాయి. మూడు విధాల సంతృప్తికోసం మారండి తాజ్ మహల్ సిగరెట్లకు.

సువాసన * క్రొత్తదనం * కమ్మదనం

మూడు విధాల సంతృప్తి

తాజ్ మహల్

సిగరెట్లు



గోల్డన్ టొబాకో కం. ప్రైవేట్ లి., టొంగాయి 55, భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT (TM) 952 Tel. Greens' Advtg.

1969 జూన్ 25 బుధవారం
శ్రీ విశ్వావసు సంవత్సర ఆషాఢ శుద్ధ దశమి
దశమి: పూర్వా 5-31 చిత్త: ఉ॥ 11-11
వర్జ్యం: పూర్వా 5-32 నుంచి 7-04 వరకు

1969 జూన్ 26 గురువారం
శ్రీ విశ్వావసు సంవత్సర ఆషాఢ శుద్ధ ఏకాదశి
ఏకాదశి: పూ॥ 3-24 స్వాతి: ఉ॥ 10-04
వర్జ్యం: పూర్వా 4-14 నుంచి 5-42 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ప్రతిష్టంభన

తెలంగాణా విషయమై ఢిల్లీలో జరిగిన చర్చలు ప్రతిష్టంభనలో పడడానికి కారణాన్ని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు:

"ముందుగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను విధించండి. ఆ తర్వాతనే ప్రత్యేక రాష్ట్రాందోళనను విరమించే విషయమై చర్చలకు అంగీకరిస్తాము."—ఇది డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులు చెబుతున్నమాట.

కాగా, "ముందుగా ఆందోళనను విరమించండి. ఆ తర్వాతనే మీతో చర్చలు"—ఇది కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం స్పష్టం చేసిన విషయం.

ఈ రెండు వాదాలకు సమన్వయం కుదరక పోవడం చేతనే ఢిల్లీ చర్చలు ప్రతిష్టంభనలో పడ్డాయి. సోమవారం మధ్యాహ్నం వరకు చర్చలు ఇంకా కొనసాగడానికి అవకాశం కలదని, ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయి హైదరాబాదు రానున్నారని వార్తలు వచ్చాయి. కాని, సాయంత్రానికి పరిస్థితి మారిపోయింది. ఉభయ పక్షాల వాదాలలో మార్పులేకపోవడమే కాక, అవి మరింత గట్టి పట్టుదలలుగా పరిణమించాయి. దీనితో హైదరాబాదు వెళ్ళడం వల్ల ప్రయోజనం లేదని శ్రీ దేశాయి ఆ ఉద్దేశాన్ని విరమించుకున్నారు.

అధిష్ఠాన వర్గం వాదానికి, తమ వాదానికి ఇంతే భేదమైనప్పుడు, ఇంత స్వల్ప భేదాన్ని పురస్కరించుకుని డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీకొండా లక్ష్మణ్ ప్రభృతులు చర్చలను ప్రతిష్టంభనలో పడవేయడం మాకు సమంజసంగా తోచడం లేదు. సత్యాగ్రహాన్ని కనీసం కొన్ని రోజుల పాటు విరమించడానికి వారు ఎందుకు అంగీకరించలేదు? ఆరు నెలకి క్రిందట ప్రారంభమైన తెలంగాణా ఆందోళన ఆరు నెలలలో ప్రతిరోజూ జరుగుతూ పోలేదు కదా? ఒక్కొక్కసారి పెక్కు రోజులపాటు ఏ ప్రదర్శనలు లేకుండా గడచిపోయిన సందర్భాలు లేవా? అందువల్ల తమ ఉద్యమం నష్టపడిందా? ఇదే విధంగా ఇప్పుడు అధిష్ఠాన వర్గం కోరినట్టు ఒక పది పదిహేను రోజుల పాటు సత్యాగ్రహాన్ని తాత్కాలికంగా విరమిస్తే ఉద్యమానికి ఏమి నష్టం కలిగేది? ఈ వ్యవధిలో చర్చలు జరిగి వుండేవి. చర్చలు విఫలమైతే, తిరిగి సత్యాగ్రహాన్ని ప్రారంభించడం తెలంగాణా నాయకుల చేతిలోని పనే కదా? అయినప్పుడు వారు అధిష్ఠాన వర్గం కోర్కెను మన్నించి సత్యాగ్రహాన్ని తాత్కాలికంగా విరమించడానికి అంగీకరించి వుండవలసింది. ఇందుకు భిన్నంగా వ్యవహరించి వారు సమస్య పరిష్కారానికి ఒక సదవకాశాన్ని కోల్పోయారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణానికి కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఏ మాత్రం సుముఖంగా లేదని, దాన్ని పూర్తిగా తిరస్కరించిందని స్పష్టమైంది. అంతేకాదు. రాష్ట్రపతి పరిపాలన విధించడానికి కూడా అది సుముఖంగా లేదు. ఈ రెండు కోర్కెలు మినహా తదితరమైన సర్దుబాట్లకు అది అంగీకరించే అవకాశం తగినంతగా లేకపోలేదని తొలి వార్తలను బట్టి గ్రహించడానికి వీలు కలుగుతున్నది. ఈ సర్దుబాట్లలో ఒకటి ప్రస్తుత రాష్ట్ర నాయకత్వంలో మార్పు కావచ్చు. ఢిల్లీ చర్చల సందర్భంలో ఇందుకు అధిష్ఠాన వర్గం అనుకూలంగా వున్నట్టు తోచిన పక్షంలో డాక్టర్ చెన్నారెడ్డి ఆ అవకాశాన్ని వినియోగించుకుని వుండవలసింది. తక్షణమే రాష్ట్రపతిపాలన కావాలని ఆయన పట్టుపట్టి వుండవలసింది కాదు. పట్టు విడుపులు తెలిసి ప్రవర్తించడమే రాజకీయ నాయకత్వ లక్షణం కాదా?

తెలంగాణా ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి గూడుకట్టుకుని వున్నమాట నిజమే. కాని, ఈ అసంతృప్తి నివారణకు రాష్ట్ర విభజనే ఏకైక మార్గమని మేము ఇప్పటికీ విశ్వసించలేక పోతున్నాము. ఇది రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు దోహదకారి కాదనే మేమనమ్ముతున్నాము.

తెలంగాణా ప్రజల అసంతృప్తికి ముఖ్యకారణం నాన్-తెలంగాణా నాయకులు తమకు న్యాయం చేయడం లేదన్న విశ్వాసమే కావచ్చు. అయినప్పుడు రాష్ట్ర నాయకత్వం తమకు లభించగల అవకాశాన్ని వదలుకొని వుండవలసిందా?

ఆంధ్రప్రదేశ్ నాయకత్వం తమ చేతికివస్తే దాన్ని తమకు న్యాయం జరిగేట్టు వినియోగించుకొని వుండవచ్చు. తమకు తాము న్యాయం చేసుకుంటూ నాన్ తెలంగాణా ప్రాంతానికి కూడా న్యాయం జరిగేట్టు చేయడం తమకు చేతనౌనని నిరూపించుకుని వుండవచ్చు.

సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తమకు ఏ పరిస్థితిలోను న్యాయం జరగదన్న విషయం స్పష్టపడితే మరి ఇంచుమించు రెండేళ్ళలో జనరల్ ఎన్నికలు జరగనున్నాయిగదా? వాటిలో ప్రత్యేక రాష్ట్ర నిర్మాణ ప్రాతిపదికపై తెలంగాణా నాయకులు పోటీ చేయవచ్చుగదా? తమను ప్రజలు గెలిపిస్తే అప్పుడు ఏ ఉద్యమం, ఏ ఆందోళన లేకుండానే ప్రత్యేక రాష్ట్రం సంపాదించుకొనవచ్చు గదా?

ఈ అవకాశాలన్నిటిని ఆలోచించవలసింది కాదా? రాష్ట్రపతి పాలన కోసం పట్టు పట్టడం ద్వారా రాష్ట్ర నాయకత్వంలో మార్పుకు కాన వచ్చిన అవకాశ లేశాన్ని వారు జారవిడవడం విజ్ఞత కాగలదా?

తెలంగాణా సమస్య ప్రతిష్టంభనలో పడిందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వెల్లడించారు. నిజమే. అది ప్రతిష్టంభనలో పడింది. అయితే, దాన్ని తొలగించడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఏమి చేయబోతున్నది? సమస్య నానాటికి తీవ్ర మౌతున్నట్టు కాన రావడం లేదా? సోమవారం నాడు రాష్ట్ర రాజధానిలో ఆరు వేల మంది సత్యాగ్రహంలో పాల్గొనడం, వారిలో రెండు వేల మంది అరెస్టు కావడం ఇందుకు నిదర్శనం కాదా? సమస్య తీవ్రతను అధిష్ఠాన వర్గం, కేంద్ర ప్రభుత్వం గుర్తించక పోలేదు గాని, కొంతవరకే గుర్తించినట్టు కనబడుతున్నది. పూర్తిగా గుర్తిస్తే ప్రధాని ఇప్పుడు విదేశ పర్యటన పెట్టుకునే వారా? శ్రీ నిజలింగప్ప విశ్రాంతగా బెంగుళూరు వెళ్ళిపోయి వుండేవారా?

కలకత్తాలో రాజభవన్‌కు వేయి మంది ఊరేగింపు

దక్షిణవియత్నాం విప్లవ ప్రభుత్వానికి గుర్తింపు నివ్వాలని మెమొరాండం

కలకత్తా, జూన్ 24— దక్షిణ వియత్నాం రాష్ట్రీయ విప్లవ ప్రభుత్వానికి గుర్తింపు నివ్వాలని కోరుతూ విన్నపాయం (మెమొరాండం) రాజభవన్‌కు ఊరేగింపు వెళ్ళారు.

భారతీయ పోవలిస్టు యూనిటీ కేంద్రం ఆధ్వర్యాన జరిగిన ఈ ఊరేగింపు అనంతరం ప్రభుత్వ అమెరికా అనుకూల విధానాన్ని ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పించారు.

ఈ విషయంలో ప్రజల ఆందోళనను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయవలసిందని వారు గవర్నరును కోరారు.

ప్రపంచంలోని పెక్కు దేశాలు దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న ఈ సమయంలో ఇండియా ఆ విషయమే ఆలోచించకుండా వుండడం విచారకరమని వారు మెమొరాండంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం కాన్యం చేసినపక్షంలో ప్రభుత్వ అమెరికా అనుకూల విధానాన్ని మార్చడానికి ఉద్యమం నడపవలసివస్తుందని వారు హెచ్చరించారు.

విద్యాప్రమాణాలు ఎందువల్ల తగ్గిపోతున్నాయి?

"అబ్బబ్బే! ఏమి చదు వితి? వానాకాలంచదువులు! మా కాలంలో, ఓహోహో, ఎంతచక్కటిదిగా చదువు చెప్పేవాళ్ళు! ఎంత వద్దు దలగా చదువుకునేవాళ్ళం"— ప్రతి తరంలో ఈ మాటలు తండ్రులనోట, తాతలనోట వినవస్తూనే వుంటాయి.

విద్యాప్రమాణాలు పడిపోయినవని, నానాటికి మరింత పడిపోతున్నవని ప్రస్తుతం మనం వింటున్న మాటలు తరతరంలో వినవచ్చే మామూలు మాటలేనా? లేక, వాటిలో కొంత నిజం వున్నదా?

దీన్ని వ్రాస్తున్న వ్యక్తి తండ్రీ, తాతా కూడా. అందువల్ల ఒక అభిప్రాయప్రకటనకు అతడు ఎంతో సంకోచిస్తున్నా, మొత్తంమీద విద్యాప్రమాణాలు తగ్గినవని, తగ్గుతున్నాయని ఎవరైనా అంగీకరించక తప్పదేమో!

అయితే, విద్యా ప్రమాణాల తగ్గుదలకు కేవలం విద్యార్థులను నిందించడం తగదు, అందుకు కొన్ని ప్రత్యేక కారణాలు వున్నాయి. వాటిలో అతి ముఖ్యమైన విని,

1. ఇదివరలో చదువుకున్నవారిలో చాలామంది దాదాపు పూర్తిగా—అగ్ర వర్ణాలకు చెందిన వారు. వారి కుటుంబ వాతావరణం, కుటుంబ సంస్కృతి, సంప్రదాయాలు మొదలైనవి విద్యాభ్యాస సందర్భంలో వారికి విశేషంగా తోడ్పడుతూ వుండేవి. ఇప్పుడు అగ్రవర్ణాలతో పాటు తక్కిన వర్ణాలవారు కూడా ఎక్కువగానే చదువుకుంటున్నారు. తమకోటి అగ్రవర్ణాల విద్యార్థులతో సమానంగా విద్య నభ్యసించడం వారికి సాధ్యం కాదు. కనీసం మరొక తరం వరకైనా చదువులో వాడు కొంత వరకు వెనుకబడి వుండడం సహజం.

2. 1947 తర్వాత మన దేశంలో విద్యా సంస్థల సంఖ్య, విద్యార్థుల సంఖ్య విశేషంగా పెరిగాయి. విశేషంగా పెరగడమే కాక, అతిత్వరగా పెరిగాయి. ఈ పెరుగుదలకు తగినట్టు అధ్యాపకుల సంఖ్య పెరగలేదు. వారి అర్హతలు పెరగలేదు. అందువల్ల విద్యాబోధన స్థాయి తగ్గిపోయింది. పైగా, కాలానికి తగినట్టు విద్యాబోధన పద్ధతులు మారలేదు.

3. స్వాతంత్ర్య సముపార్జన తర్వాత కొత్త పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానాన్ని మార్చడానికి ప్రయత్నాలు చాలా జరిగాయి. అయితే, ప్రాతిపదికలపైగ్గరినుంచి కాక, పై పైని మార్పులే ఈ మార్పులు జరిగాయి. ఇంతేకాక, తరచు ఈ మార్పులు జరిగాయి. ఒక మార్పుచేసిన తర్వాత దాని ఫలితాలను గమనించక ముందే మరొక మార్పు జరిగింది. కేంద్రంలో విద్యా మంత్రి మారిన ప్రతిసారీ (అక్కడ ఈ మంత్రులు చాలా సారు మారారు) విద్యావిధానంలో ఒక మార్పు వచ్చినట్టు చెప్పడం అత్యుక్తికాదు. ఇవి లేనిపోని తికమకలకు దారితీసింది; లేనిపోని చిక్కులను తెచ్చిపెట్టింది.

4. తక్కిన జీవిత రంగాలలోవలె విద్యారంగంలో కూడా చిత్తశుద్ధి చాలావరకు తగ్గిపోయింది. ఉదాహరణకు, వృత్తివిద్యావిధానే (బేసిక్ ఎడ్యుకేషన్స్) తీసుకోండి. మన విద్యావేత్తలలో పెక్కుమందికి ఈ విధానంలో విశ్వాసంలేదు; దీని వల్ల గౌరవమైనా లేదు, అయినా. ఇది గాంధీజీ అభిమానించిన విద్యావిధానమైనందున దాన్ని త్రోసివేయగల సాహసం వారికి లేకపోయింది. అందువల్ల కేవలం ఒక వాటకంగానే, ఒక బూటకంగానే దాన్ని (అందరు కాదుగాని, చాలా మందు) అమలు జరిపారు. "మల్టీవర్సస్" విద్యావిధానం విషయంలో కూడా కొంతవరకు ఇట్టి వాటకం, ఇట్టి బూటకం తిరిగి కానవచ్చింది.

5. సైన్సు కారణంగా, టెక్నాలజీ కారణంగా మొత్తం ప్రపంచమే త్వరితగతిని మారిపోతున్నది. ఈ మార్పుల ప్రభావాన్ని మనం పరిగణించి, పూర్తిగాని, గుర్తించలేక పోతున్నాము. ఇది మిగిలినవారిలోకంటె అధికంగా విద్యార్థులకంటే అధికంగా. ఆసంతృప్తికి, అందుకే దారితీస్తున్నది. "ఏదో ఒక రకంగా మరి కొన్నాళ్ళు కాలక్షేపంచేస్తే, మన బ్రతుకులు వెళ్ళబారి పోతాయి" అని పెద్దవాళ్ళు కళ్ళు మూసుకొన్నట్టుగా యువతరంవారు మూసుకోలేరు. మారుతున్న ప్రపంచాన్ని గ్రహించేసుకొనడానికి వారు ప్రయత్నిస్తున్నారు. అది వారికి అవగాహన కావడంలేదు. విద్యాలయాలలో విద్యార్థులకంటే కళ్ళలోనికి ఇదే మూలకారణం. ఈ కలహం విద్యార్థులకేనికి అడ్డుగా నిలుస్తున్నది.

ఈ వివిధ సమస్యలను సాకల్యంగా పరిశీలించడానికి "ది ఇండియన్ కమిటీ ఫర్ కల్చరల్ ఫ్రీడమ్" అనే సంస్థ వారు కొన్ని గోష్ఠులను ఏర్పాటుచేశారు. వాటిలో నాల్గవది ప్రకృతి శాస్త్రాలు బోధనావద్దతులపై చర్చకు వినియోగించబడినాయి. నలుగురు ప్రముఖ విద్యావేత్తలు ఈ గోష్ఠులలో పాల్గొన్నారు. వాటిలో చదవడానికి, చర్చించడానికి వారు వ్రాసిన వ్యాసాలను తన సంపాదకత్వాన ఒక సంపుటిగా వెలువరించినందుకు త్రివ.బి.షాను అభినందించాలి.

ప్రకృతి, సాంఘికశాస్త్రాలు బోధనకు ప్రస్తుతం అవలంబించబడుతున్న పద్ధతులలోని లోపాలను ఈ సంపుటిని చదవడం ద్వారా తెలుసుకోవచ్చు; వాటి స్థానంలో ఏయే కొత్త పద్ధతులను అనుసరించవచ్చునో కూడా తెలుసుకోవచ్చు. ఇది మన కాలేజీ లెక్చరర్లు, ప్రొఫెసర్లు విరిగా చదవవలసిన పుస్తకం. చదవడం చాలదు. దీనిలోని విషయాలను స్వీయానుభవాల దృష్టి నుంచి వారు పరిశీలించాలి.

విద్యావేత్తలేకాక, విద్యావిధాన నిర్దేశకులు కూడా ఈ పుస్తకాన్ని తప్పక చదవాలి.

Modernization of University Teaching ed. by A. B. Shah. Rs. 12/- Nachiketa Publications, Sleater Road, Bombay-7.

—ఎస్.

"ఆందోళన విరమించకపోతే శాంతియుతంగా మెలగండి"

ప్రజాస్వామ్య శక్తుల విలీనీకరణ

స్వతంత్ర పార్టీ తీర్మానం

మద్రాసు, జూన్ 24— విస్తృత ప్రాతిపదికపై ప్రజాస్వామిక పక్షాన్ని రూపొందించడానికి వి.కె.డి. తోను, అన్ని ప్రజాస్వామిక పార్టీలతోను చర్చలు కొనసాగించడానికి స్వతంత్ర పార్టీ నిన్న నిశ్చయించింది

పార్టీ కార్యవర్గం రెండు రోజుల నుంచి ఇక్కడి సమావేశం జరుపుకొంటున్నది. నిన్నటితో సమావేశం ముగిసింది. విలీనం సమస్యపై పార్టీ కార్యవర్గం చర్చించింది.

నిన్న ఉదయం గంట పేపు పైగా జరిగిన చర్చలో భారతీయ క్రాంతిదళ్ ప్రదాన కార్యదర్శి శ్రీ ప్రకాశ్ వీరభద్ర కూడా పాల్గొన్నారు.

ఇతర పార్టీల నాయకులతో జరిగినచర్చలకు ప్రొఫెసర్ రంగా, శ్రీ ఎం. ఆర్. మసానీలు హాజరైనారు.

సమావేశం ముగిసిన తరువాత ఒక ప్రకటన వెలువడింది.

విలీనం సమస్యకొనసాగే, సమష్టి కార్యక్రమం ప్రాతిపదికపై అన్ని ప్రజాస్వామిక పార్టీల మధ్య ఇతోధిక సహకారానికి స్వతంత్ర పార్టీ కృషి చేస్తుందని ఆ ప్రకటనలో వున్నది.

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. దండేకర్ విలేకరులతో మాట్లాడుతూ ఇంకా జన సంఘానికి అవకాశం వున్నది. చర్చలు జరపడానికి నిర్ణయించిన వాటిలో పశ్చిమ బెంగాల్‌లోని లోక్ తాంత్రిక్ దళ్, పి. ఎస్. పి.లు వున్నాయని అన్నారు.

కాంగ్రెసు క్షీణించి పోతున్నట్లు మధ్యంతరం ఎన్నికలు నిదర్శం చేశాయని, అందువల్ల ఏర్పడ్డ పెరితిని పూరించాలని, కమ్యూనిస్టుల హింస నిర్వంసక ధోరణులు దేశమంతటా పెచ్చు పెరుగుతున్నాయని, అందువల్లనే పార్టీల విలీనం కోసం చర్చలు జరుగుతున్నాయని శ్రీ దండేకర్ అన్నారు.

విలీనం కోసం అనుసరించే ప్రాథమిక పైత్రికి కొన్ని అంశాలపై కార్యవర్గం అంగీకరించిందనికూడా ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతి పాలన

తెలంగాణాలో శాంతిభద్రతల పునరుద్ధరణకు అవసరమైతే రాష్ట్రపతి పాలనవిధించాలని కార్యవర్గం ఒక తీర్మానంలో సూచించింది.

సమస్యను పరిష్కరించడానికి కడపటి ప్రయత్నంగా ప్రత్యేక తెలంగాణారాష్ట్రం ఏర్పాటుతో సహా అన్ని మార్గాలను కేంద్రం వెంటనే అన్వేషించాలని శ్రీ దండేకర్ అన్నారు.

నక్సలైట్లుగా చెప్పబడుతున్న వారితో సహా కమ్యూనిస్టులు చేస్తున్న హింసాయుత నిర్వంసక చర్యలకు సంబంధించి సంతవరకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ విస్మయత్వాన్ని ప్రదర్శిస్తున్నందుకుకార్యవర్గం మరొక తీర్మానంలో ఖండించింది. నక్సలైట్లను ఈ కార్యవర్గం చెవా వంద మాంగ దళంగా అభివర్ణించింది. కనీసంగా మట్టుపెట్టాలని సూచించింది.

హైదరాబాద్, జూన్ 24— కేంద్ర రహస్య సమాచార శాఖ ప్రధానాధికారిని మొన్న హైదరాబాదునుంచి కేంద్ర ప్రభుత్వ అధికారులు ఢిల్లీకి పిలిపించారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలు తెలంగాణా ఉద్యమంపై శాంతి సమావేశాన్ని కేంద్ర హోం శాఖకు తెలియజేసినట్టు పిలిపించినట్టు అభిజ్ఞ వర్గాలవల్ల తెలుస్తున్నది

శ్రీ కొండా లక్ష్మణ్‌కు శ్రీ చవాన్ విజ్ఞప్తి

ఉద్యమాన్ని తీవ్రం గావించాలని తెలంగాణా పి. సి. సి. ని ఆదేశించనున్నట్టు శ్రీ లక్ష్మణ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24— కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ నేడు తెలంగాణా పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్‌ను కలుసుకొని తెలంగాణా ఆందోళన ప్రశాంతంగా జరిగేటట్టు చూడాలని, ఇందుకు సహకరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎట్టి కవ్వింపు లేకుండా వుంటే ఆందోళన ప్రశాంతంగా జరవగలమని శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు. కవ్వింపు చర్యలకు దిగవలదని రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధిత విభాగాలకు శ్రీ చవాన్‌కు శ్రీ కొండా లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ చవాన్ తన పర్యటన నుంచి తిరిగి వచ్చిన వెంటనే, శ్రీ కొండా లక్ష్మణ్‌ను కలుసుకొన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ హైదరాబాద్ పయనం

శ్రీ కొండా లక్ష్మణ్ నేడు హైదరాబాద్ బయలుదేరి వెళ్ళేముందు, పాలం విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్రం సాధనకోసం ఆందోళనను శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా తీవ్రతరం గావించడమనేదిగా తాను తెలంగాణా పి. సి. సి. కి సిఫారసు ఇవ్వనున్నట్టు తెలిపారు.

తెలంగాణా పి. సి. సి. త్వరలో పరిస్థితిని సమీక్షించగలదని ఆయన చెప్పారు.

తెలంగాణా మిగులు నిధులు

తెలంగాణాకే వినియోగం కాగలవని బెంగుళూరులో శ్రీ నిజలింగప్ప వివరణ

బెంగుళూరు, జూన్ 24— తెలంగాణా సమస్యపై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నే డిక్కడ చేసిన ప్రకటనలో కొన్ని విశేషాంశాలు ఇదే సందర్భంగా వెల్లడించాయి. ఆ ప్రకటనలోని మిగిలిన వివరాలను ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

"తెలంగాణా మిగులు నిధుల విషయమై ప్రస్తావించి మిగులు నిధులు వున్న విషయం వాస్తవమేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టంగా చెప్పారు. ఈ మిగులు నిధులు 107, 108 కోట్లు వుండాలని తెలంగాణా ప్రజలు చెబుతుండగా, తక్కిన వారు అందుకు వ్యతిరేకిస్తున్నారు. అందువల్లనే ఈ సమస్య పరిశీలనకు ఒక కమిషన్‌ను నియమించడం జరిగింది. కమిటీ విచారణ త్వరలోనే వెలువడగలదు. మిగులు నిధులున్నట్లు పరిశీలనలో స్పష్టమైన పక్షంలో ఆ నిధులను తన్నుకుండా తెలంగాణా అభివృద్ధికే ఖర్చుచేయడం జరుగుతుంది అని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

కనీసం తెలంగాణాకు మిగులు నిధులు లేకపోయినప్పటికీ, ఆర్థికంగా, పారిశ్రామికంగా, వ్యవసాయికంగా, తెలంగాణా వెనుకబడివున్నది దృష్ట్యా, అందుకు తగిన నిధులు కనుగొనడం నా అభిప్రాయంలో ఎంతో అవసరం. అవసరమైన పక్షంలో ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి కేవలం రాష్ట్రమే గాకుండా, కేంద్ర ప్రభుత్వం కూడా తగిన చర్యలు గైకొనాలి."

"ఆ ప్రాంతంలోవున్న అధికారుల వేతనం పెక్కళ్ళ నిర్ణయం, సీనియారిటీకి వ్యతిరేకంగా మరి కొన్నిచ్చు కాలక్షేపంచేస్తే, మన బ్రతుకులు వెళ్ళబారి పోతాయి" అని పెద్దవాళ్ళు కళ్ళు మూసుకొన్నట్టుగా యువతరంవారు మూసుకోలేరు. మారుతున్న ప్రపంచాన్ని గ్రహించేసుకొనడానికి వారు ప్రయత్నిస్తున్నారు. అది వారికి అవగాహన కావడంలేదు. విద్యాలయాలలో విద్యార్థులకంటే కళ్ళలోనికి ఇదే మూలకారణం. ఈ కలహం విద్యార్థులకేనికి అడ్డుగా నిలుస్తున్నది.

ఈ వివిధ సమస్యలను సాకల్యంగా పరిశీలించడానికి "ది ఇండియన్ కమిటీ ఫర్ కల్చరల్ ఫ్రీడమ్" అనే సంస్థ వారు కొన్ని గోష్ఠులను ఏర్పాటుచేశారు. వాటిలో నాల్గవది ప్రకృతి శాస్త్రాలు బోధనావద్దతులపై చర్చకు వినియోగించబడినాయి. నలుగురు ప్రముఖ విద్యావేత్తలు ఈ గోష్ఠులలో పాల్గొన్నారు. వాటిలో చదవడానికి, చర్చించడానికి వారు వ్రాసిన వ్యాసాలను తన సంపాదకత్వాన ఒక సంపుటిగా వెలువరించినందుకు త్రివ.బి.షాను అభినందించాలి.

ప్రకృతి, సాంఘికశాస్త్రాలు బోధనకు ప్రస్తుతం అవలంబించబడుతున్న పద్ధతులలోని లోపాలను ఈ సంపుటిని చదవడం ద్వారా తెలుసుకోవచ్చు; వాటి స్థానంలో ఏయే కొత్త పద్ధతులను అనుసరించవచ్చునో కూడా తెలుసుకోవచ్చు. ఇది మన కాలేజీ లెక్చరర్లు, ప్రొఫెసర్లు విరిగా చదవవలసిన పుస్తకం. చదవడం చాలదు. దీనిలోని విషయాలను స్వీయానుభవాల దృష్టి నుంచి వారు పరిశీలించాలి.

విద్యావేత్తలేకాక, విద్యావిధాన నిర్దేశకులు కూడా ఈ పుస్తకాన్ని తప్పక చదవాలి.

Modernization of University Teaching ed. by A. B. Shah. Rs. 12/- Nachiketa Publications, Sleater Road, Bombay-7.

—ఎస్.

చంద్రునిపై కాలూనే తొలి మానవులు

అపోలో-11 యాత్రకు సంబంధించి ఊహాచిత్రాలు టెలివిజన్‌లో ప్రసారం

కేప్‌కెనెడీ, జూన్ 24— వచ్చే నెలలో (జులాయిలో) చంద్రమండలం యాత్రలో అమెరికా అంతరిక్షనౌక అపోలో-11 యాత్రికులు చంద్రునిపై ఏ విధంగా దిగుతారు? వారు ప్రయోగించే లూనార్ మాడ్యూల్ ఏ విధంగా చంద్రునిమీద వాలుతుంది. ఈచిత్రాల ఊహా చిత్రాలను నిన్న టెలివిజన్‌లో ప్రసరించారు.

చంద్రునిపై కాలూనే తొలిమానవులు నెయిల్ ఆర్మస్ట్రాంగ్ ఎడ్విన్ ఆల్డ్రిన్‌లు లూనార్ మాడ్యూల్ సిమ్యులేటర్ ద్వారా జూలై 20 వ తేదీ అదివారంనాడు, చంద్రుని ఉపరితలంపై దిగుతారు. లూనార్ మాడ్యూల్ సిమ్యులేటర్ యంత్రం ఒక పురుగుఆకారంలో వున్నది.

అపోలో-11 మాతృ నౌకను మైకేల్ కాలిన్స్ నడుపుతాడు. అయిన తన మాతృ నౌకలో చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తుండిగా, నెయిల్ ఆర్మస్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్‌లు చంద్రుని ఉపరితలంపై కాలూనుతారు.

ఈ దృశ్యాలకు సంబంధించిన ఊహా చిత్రాలను నిన్న టెలివిజన్‌లో ప్రసారం చేశారు.

అపోలో-11 ను కేప్‌కెనెడీ నుంచి జూలై 16 వ తేదీన ప్రయోగిస్తారు. 76 గంటల తరువాత రోదసీ యాత్రికులు చంద్రుని పరిసరాలను చేరుకొంటారు.

జపాన్ బాలబాలికలకు ప్రధాని శ్రీమతి గాంధిని సందర్శించే అవకాశం

'ఇందిర' పేరుగల ఏనుగువల్ల లభ్యం కానున్నదట

టోక్యో, జూన్ 24— భారత దేశానికి చెందిన "ఇందిర" అనే పేరుగల ఏనుగు జపాన్ బాలబాలికలకు ఈ వారంలో ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకొనే అవకాశాన్ని కలుగజేస్తున్నది.

ఈ ఏనుగు వయస్సు 36 సంవత్సరాలు. ఇప్పుడు టోక్యో జంతు ప్రదర్శనలోని ఆవరణలో ఇది ముఖ్యమైనది.

జపాన్ స్కూల్ పిల్లలు ప్రధాని శ్రీమతి గాంధి తండ్రి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూకు లేఖ వ్రాయగా, 20 ఏండ్ల క్రితం ఈ ఏనుగును ఇండియానుంచి బహుమతిగా జపాన్ పంపడం జరిగింది.

1957 లో శ్రీ నెహ్రూ, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధి జపాన్ వెళ్ళినప్పుడు జంతు ప్రదర్శన శాలకు వెళ్ళి ఈ ఏనుగును ఒక వర్ణాయం చూసివచ్చారు.

శుక్రవారంనాడు జపాన్ బాలబాలికల బృందం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని జపాన్ అతిథి గృహంలో కలుసుకొని, ఈ ఏనుగు పొందాలని వున్న అర్జీని అమెకు బహూకరిస్తారు.

ఉస్మానియా కళాశాలలు తిరిగి తెరచే సమస్య

విద్యార్థి నాయకులతో వైస్‌ఛాన్సలర్ చర్చల వైఫల్యం

హైదరాబాద్ జూన్ 24— ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాలలను, అనుబంధ కళాశాలలను తిరిగి ప్రారంభించేటట్టు విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం కార్యవర్గాన్ని అంగీకరింపజేయడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నిన్న చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి

వైస్ ఛాన్సలర్ ఏర్పాటు చేసిన సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం కార్యవర్గ సభ్యులు, విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు.

కళాశాలలు తిరిగి ప్రారంభించడానికి తొడ్పడవలసిందని విద్యార్థి నాయకులను వైస్ ఛాన్సలర్ విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది.

అయినప్పటికీ, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలన్న తమ కోర్కెను కేంద్ర ప్రభుత్వం సమ్మతి ప్రకటించక పోతే ఆందోళనలో విద్యార్థులు పాల్గొనడం కొనసాగుతుందని విద్యార్థి నాయకులు పునరుద్ఘాటించినట్టు తెలుస్తున్నది.

విశ్వ విద్యాలయ విద్యార్థి పోరం తరపున మరి ఒక ప్రతినిధివర్గం వైస్ ఛాన్సలర్‌ను కలుసుకొని, కళాశాలలను తిరిగి ప్రారంభించవలసిందని కోరారు. అట్లా ఒక వేళ నుంచైనా కళాశాలలు తిరిగి ప్రారంభమౌతాయనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

పురాణజీవితాలు

మావయ్య మర్కటం

ఒక పిక్నిక్స్ యమ్మెస్సీ చదివే సుశీల తన మేనమావతో (పి. యు. సీ ఫైర్లు) యిలా మేలుకొంది.

"మావయ్యా అంతరిక్ష నౌకలో చక్కగా కూర్చుని డిటెక్టివ్ నవల్లూ సినిమా పాటలు పాడుకుంటూ అంతరిక్షంలో ఓ సెల్ఫీ జలపాటు తిరిగి రాకూడదూ."

"చెప్పవే. సుశీలా నిన్ను తీసుకుంటారా?" అని వెంకటబ్బాయిట హనుమంతరావు

"ఒక కోతిని అంతరిక్ష నౌకలో బాంబ్‌పెట్టి అమెరికా వారు నెలాళ్ళు తిప్పుతారట. కోతెందుకు నువ్వు పని కొస్తావు గదా అని అన్నా"నంటిన ఆ ఇంతుల మేల్బంతి గిడుసుగా.

"ఏవి చూసుకునే ఆ పొగరు. పొట్టి మేనమావనే కోతి అంటావేం" అని విరుచుకు పడింది వీరమాత వీరభద్రమ్మ.

"పోనీ నువ్వుకూడా వెళ్ళమ్మా నీ తమ్ముడికి తోడుగా" అని తమక్

ది కృష్ణా డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ మార్కెటింగుసొసైటీ లిమిటెడ్,

నెం. హెచ్. 1411, విజయవాడ
ఫోన్ నెం. 6258. పోస్టుబాక్సు నెం. 340
విజయవాడ—2.

నోటీసు

కృష్ణా డిస్ట్రిక్టు కో ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ శాఖలకు రవాణాయితవు ఎడువులను 1-7-1969 నుండి 30-6-1970 వరకు కాకినాడ, విశాఖపట్నం, కుచిరీపట్నం, మద్రాసు పోర్టులనుంచి రోడ్డు రవాణా చేయవలసినప్పుడు టెండర్లు పిలవబడును. అట్టి టెండర్లు ఈ సంస్థలో రిజిష్టరు చేసుకొనబడిన కాంట్రాక్టరుదారులు మాత్రమే స్వీకరింపబడును. కావున రిజిష్టరు టెండరుదారులుగా మా సంస్థలో చేరదలచినవారు రు. 100 (అక్షరాల నూరు రూపాయలు) డిపాజిట్టు చెల్లించి తేది 5-7-69 లోగా తమ పేర్లను రిజిష్టరు చేయించుకొనవలసినదిగా కోరడమైనది.

ఇతర వివరములకై సంస్థపు ఆఫీసు నుండి ఆఫీసు పనివేళలలో తెలిసికొన గోరడమైనది.

(సం) జి. సూర్యనారాయణ,
డివ్యూటి రిజిస్ట్రారు.
ఫార్టు టైమ్ పరసన్ ఇన్‌చార్జి.

తంతి తపాలా శాఖ

గుంతకల్లులో హెడ్ పోస్టాఫీసు, పోస్టు మాస్టర్ల క్వార్టర్లు నిర్మాణము చేయుటకు, సెంట్రల్ పి. డబ్ల్యు. డి. అనుమతి పొందిన, అర్హత కల్గిన మరియు రాష్ట్ర పి. డబ్ల్యు. డి, యం. ఇ. యస్. మరియు రైల్వేలలో గుర్తింపబడిన కాంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్, సిటి డివిజన్, (పి & టి) హెచ్. నెం. 3-4-829, బరక్ పురా, హైదరాబాద్-27 (అం. ప్ర) వారిచే భారత దేశపు అధ్యక్షుని తరపున సీల్డ్ అయిన టెండరు టెండర్లు 17-8-69 తేదీ సాయంత్రం 3 గంటల వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 1,50 829/-ఎర్నెస్టుమనీ రు. 3,771/- టెండరు ఫారం ఖరీదు రు. 10/- (తిరిగి యివ్వబడదు) అదే రోజు సాయంత్రం గం. 3-30 లకు టెండరు తెరవబడును. రిజర్వ్ బ్యాంకుచే గ్యారంటీ కాబడిన ఏ బ్యాంకులోనైనా ఎర్నెస్టుమనీ డిపాజిట్ చేసి డిమాండ్ డ్రాఫ్టుగాని, లేదా డిపాజిట్ కార్డు రశీదుగాని టెండరుతోపాటు పంపవలయును. అమలులో వున్న ఇన్‌కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేట్ జరిపికేటు. ఎస్టిమేటు ప్రూఫ్ సమర్పించి 15-7-69 వరకు యీ ఆఫీసు నివిచేయు రోజులలో మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రతి శెట్టుకు రు. 10/-చొప్పున చెల్లించి వరకుడు మరియు టెండరు ఫారములు పొందవచ్చును. పైన తెల్పిన పద్ధతిలో ఎర్నెస్టుమనీ డిపాజిట్ క్లియరెన్సు కాంట్రాక్టుదారుల టెండర్లు పూర్తిగా నిరాకరింపబడును.

davp-710 (167)69

ఇండియన్ నేవీ

1-10-1967 నుండి 31-3-1970 వరకు దిగువ తెలియపర్చబడిన కంట్రాక్టు అమలు జేయవలసిన టెండర్లు 5-8-1969 వ తేదీ గం. 14-00 ల వరకు ఫ్లాగ్ ఆఫీసరు కమాండింగ్-ఇన్-చీఫ్, ఈస్టర్న్ నావల్ కమాండ్, విశాఖపట్టణం వారిచే తీసుకోబడును. టెండరు ఫారములు తత్సంబంధమైన వివరాలు పై ఆఫీసరు నుండి పొందవచ్చును. ప్రతి అయిటంకు సమాచారం విలువ ఇవ్వబడినది.

టేస్ నిక్టువలింగ్ యార్డ్ విశాఖపట్నం: సప్లయి; (1) కాకా కూడగాయలు రు. 70 000/-; (2) కాకా ఎండ్లు రు. 30,000/-; (3) కాకాబంగాళాదుంపలు రు. 45,000/-; (4) కాకా ఉల్లిపాయలు రు. 17,000/- (5) వంట చెరకు మరియు బొగ్గు రు. 11,000/-.

నావల్ స్టోరు డిపో, విశాఖపట్టణం: పాలమన్నం/రాళ్ళ మన్నం రు. 600/-.

నేవీ కంట్రాక్టర్స్ రిస్టులో వ్యక్తులు/సంస్థలు, కంట్రాక్టులు ఉదహరిస్తూ వారి దరఖాస్తులు 20-7-1969 నాటికి చేరునట్లు ఫ్లాగ్ ఆఫీసరు, కమాండింగ్-ఇన్-చీఫ్, ఈస్టర్న్ నావల్ కమాండ్, విశాఖపట్టణం వారికి పంపుకోవాలి.

davp-681(7)69

వర్షీకృత ప్రకటన

వైద్యులు

దివ్య రోగులకు శుభవార్త.

అన్ని అస్వస్థతలు తిరిగి, యెప్పటా ఉదరవ్రణ దీర్ఘ మొండి వ్యాధులగు పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, బడి ప్రమేహ, గుండె జబ్బులు, మధుమేహము, క్యాన్సరు, శ్రీ వ్యాధులకు మా [illegible] పరిష్కరించుకుంటారు. ఇంగ్లాండులో కూడ [illegible] కేసులు అదివర్యబడినవి. రోగులు [illegible] వివరాలు అన్నవి.

[illegible]మన మిషన్ హాస్పటల్స్ [illegible] నెం 59114, హైదరాబాద్ కాలనీ, హైదరాబాదు — 26.

ఆసియన్ దేశాల ప్రాంతీయ సహకారం

సోవియెట్ ప్రతిపాదన గురించి పెక్కు దేశాలతో ఇండియా సంప్రతింపులు

అయితే మహాసభ ఏర్పాటుకు న్యూఢిల్లీ చొరవ తీసుకొనబోదని విదేశాంగమంత్రి వివరణ

న్యూఢిలి, జూన్ 24—

ప్రాంతీయ సహకారం గురించి సోవియెట్ రష్యా సూచించిన ప్రతిపాదన విషయమై పెక్కు దేశాలతో ఇండియా సంప్రతింపులు జరుపుతున్నట్టు విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ వెల్లడించారు.

అయితే ఈ సందర్భంలో ఆయా దేశాల మహాసభ జరపడానికి ఇండియా చొరవ తీసుకొని కృషి చేయబోదని ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ అన్నాడు.

ప్రాంతీయ సహకారం, రవాణా వసతి సౌకర్యాలను గురించి మహాసభను ఏర్పాటు చేయడం విషయంలో అప్పటిస్థితి దిక్కులను ఎదుర్కొంటున్నట్టు వచ్చిన వార్తను తానుకూడా చూడడం జరిగిందని. అయితే "ఇప్పుడు నేను ఆ వార్త గురించి వ్యాఖ్యానించి కాలను" అని శ్రీ దినేష్‌సింగ్ పత్రికలవారు అడిగిన ప్రశ్నకు జవాబుగా అన్నారు.

ఈ విషయంలో చొరవ తీసుకొని కృషి చేస్తున్న ఒక దేశం వంపిన ప్రతిపాదనపై పాకిస్తాన్ జవాబు ఏ విధంగా వున్నదీ ఇండియా తెలుసుకొనాలనే ఆసక్తితో ఎదురు చూస్తున్నదని ఆయన అన్నారు.

సరకుల రవాణా విషయంలో రష్యా ఆయా దేశాల సరకుల రవాణా లక్ష్యంగా వుండగలదని, పెక్కు దేశాలనుంచి ఆ సరకులు భూమార్గంపై వెళ్ళవలసి వుంటుందని ఆయన వివరించాడు.

ప్రాంతీయ సహకారం పరిధిలోకి ఇరాన్ ప్రవేశించడం అవరోధంగా వుండగలదా అని ప్రశ్నించగా, అట్టి అవరోధం వుండదని ఆయన అన్నాడు.

సరకుల రవాణావిషయంతోపాటు ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో ఇండియా ఆసక్తితో వున్నదని ఈ ప్రాంతం దేశాల అభిప్రాయాలను తెలుసుకొనడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్ సూచించిన ఆసియన్ భద్రతా పథకం గురించి అడిగిన ప్రశ్నకు ఆయన జవాబుచెబుతూ ఈ పథకం గురించి తనకు పూర్తి వివరాలు తెలియవని అన్నాడు. అందుచేత తాను వెంటనే వ్యాఖ్యానం చేయజాలనని ఆయన అన్నాడు.

ఇరాన్‌లో ఇటీవల చేసుకున్న ఒప్పందం నూతన అధ్యాయానికి నాంది అని ఆయన అన్నాడు.

మాస్కో సందర్శన

వచ్చే నెలలో మాస్కో సందర్శించాలనే కార్యక్రమానికి తుది రూపం యివ్వలేదని విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ అన్నారు.

"పెక్కు సమస్యలు ఇక్కడ వున్నాయి ఈ పరిస్థితిలో తాను ఎంత వ్యవధిని విదేశీ పర్యటనకు వినియోగించగలనో నేనే స్వయంగా వెళ్లి కావలసి వుంటుంది" అని అన్నాడు.

అయితే వచ్చే నెలలో అమెరికా సందర్శించడం జరగగలదని అన్నాడు. ఇంతకు పూర్వం నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం శ్రీ దినేష్‌సింగ్ వచ్చేనెల ఆయిదవ తేదీన కయిరో సందర్శించవలసి వున్నది. కయిరోలో రెండు రోజులున్న తరువాత అమెరికాలో వారంరోజులుండి ఇండియా వస్తూ మాస్కోలో నాలుగురోజులు వుండవలసివుంది.

హానోయ్ వైఖరి

ఇండియా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ హానోయ్ సందర్శన కార్యక్రమానికి ఉత్తర వియత్నాం అత్యంతరం చెప్పడం దృష్ట్యా ఇండియా పట్ల ఉత్తరవియత్నాం వైఖరి మారినట్లు భావించరాదని శ్రీ దినేష్‌సింగ్ స్పష్టం చేశారు.

అనుకూలమైన తేదీలను నిర్ణయించడంలో జరిగిన పర్యవాటుగా హానోయ్ వైఖరిని శ్రీ దినేష్‌సింగ్ అభివర్ణించాడు.

టునీసియా విదేశాంగమంత్రి శ్రీ హబీబ్‌బోర్గిబా ఢిల్లీలో రాష్ట్రపతి గిరిని కలుసుకున్నప్పటి చిత్రం

జోర్డాన్ భూభాగంపై ఇజ్రాయెల్ సేనల దాడి

వేలాది ఎకరాల సాగుకు 160 లక్షల డాలర్ల వ్యయంతో నిర్మించిన కాల్వ ప్రేల్చివేత

కంటూరా సమీపంలో జరిగిన పోరులో తెల అవీవ్‌కు పెద్దఎత్తున నష్టం

తెల్‌అవీవ్ జూన్ 24—

ఇజ్రాయెలీ సేనలు నిన్న తెల్లవారుఝామున జోర్డాన్ భూభాగంపై పెద్దఎత్తున దాడిచేసి ఉత్తర జోర్డాన్ ప్రాంతంలో వేలాది ఎకరాలకు నీటిని సరఫరాచేసే కాల్వను ప్రేల్చివేశారు.

ఈ కాల్వ 160 లక్షల డాలర్ల ఖర్చుతో నిర్మింపబడింది.

ఇజ్రాయెలీ గస్తీ దళాలపై నిన్నజోర్డాన్ సైనికులు కాల్పులు జరిపిన అడిసీయా ప్రాంతంలో ఇజ్రాయెలీ దళాలు నిన్న దాడులు జరిపాయి.

స్థానిక పౌర అధికారుల మాంచి, జోర్డాన్ సైనిక దళాల నుంచి అరబ్ గెరిల్లాలకు ఈ ప్రాంతంలో సైనిక రక్షణ లభిస్తున్నది. అందువల్లనే తాము ఈ దాడిని నిర్వహించినట్లు ఇజ్రాయెలీ సైనికాధికారి ఒకరు తెలియజేశారు.

ఇజ్రాయెలీ దేశాలు తమ దాడిని విజయవంతంగా ముగించి తిరిగివచ్చినట్లు అయిన తెలిపారు.

మాయిస్ కాల్వవద్ద ఇజ్రాయెలీ సేనలపై ఈజిప్టు గెరిల్లాలు దాడులు జరుపుతున్న సమయంలో, జోర్డాన్‌లో ఈ దాడి జరిగింది.

ఈజిప్టు గెరిల్లాల దాడి

నిన్న అర్ధరాత్రి రెండు గంటలకు ఈజిప్టు గెరిల్లాలు కంటూరాకు అయిదు మైళ్ళ దూరంలో ఇజ్రాయెల్ దళాలపై దాడి చేశారు. ఇజ్రాయెలీ స్థావరంపై దాడిచేయడానికి ఈజిప్టు గెరిల్లాలు విఫలయత్నం చేశారని. ఇజ్రాయెల్ సేనలు వారిని తిప్పికొట్టారని తెలుస్తున్నది.

ఈ దాడిలో ముగ్గురు ఈజిప్టు సైనికులు మరణించారు. ఇజ్రాయెలీ స్థావరం సమీపంలో ఈ రెండు శిబిరాలు కన్పించాయి. ఈజిప్టు సైనికులు అనేక మంది మరణించి వుండవచ్చునని భావిస్తున్నారు.

ఈజిప్టు గస్తీ దళాలు మాయిస్ కాల్వను దాటి, ఇజ్రాయెల్ ఆక్రమణలో వున్న భూభాగంలోనికి చొచ్చుకొని వెళ్ళాయి. ఈ సందర్భంగా ఇరు పక్షాలకు మధ్య జరిగిన కాల్పులలో 18 మంది ఇజ్రాయెలీ సైనికులు మరణించారు. ముగ్గురు ఈజిప్టు సైనికులు మరణించారు.

మందుగుండు సామగ్రి నిల్వచేసే గిడ్డంగులు, పెట్రోల్ టాంకర్లు, ఒక టాంకు, ఒక పాయింటు శకటాన్ని ఈజిప్టు సైనికులు పేల్చివేశారు.

పాలగు గంటలపాటు ఈ దాడి జరిగింది. ఇజ్రాయెలీ స్థావరాలపై ఇంత పెద్ద ఎత్తున దాడి జరగడం ఇటీవలి కాలంలో ఇదే ప్రథమమని అంటున్నారు.

తెలంగాణా సమస్య

ప్రత్యేక రాష్ట్రం, ప్రెసిడెంట్ పాలన విధింపు కోర్కెలు

ఆమోదించడం పార్టీకి "అసాధ్యం"గా కానవచ్చినట్టు శ్రీ నిజలింగప్ప వెల్లడి

బెంగుళూరు, జూన్ 24—

ఆంధ్రప్రదేశ్‌లో ప్రెసిడెంట్ పాలన విధింపు, ప్రత్యేక తెలంగాణారాష్ట్రం ఏర్పాటు కోర్కెలను ఆమోదించడంకాంగ్రెసు వర్కింగ్ కమిటీకి, పార్టీ నాయకత్వానికి కూడా "దుర్లభం"గా తోచినట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ చెప్పారు.

శ్రీ నిజలింగప్ప ఇంకా ఇలా అన్నారు: "ఈ రెండు కోర్కెలుతప్ప, తెలంగాణాలోని ఆందోళనకు మూలకారణమైన ఇతర కోర్కెలను పూర్తిపాక్షికతతో, అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిశీలించడానికి సిద్ధంగా వున్నప్పటికీ, ఆందోళనను, దౌర్జన్య చర్యలను కొనసాగించడం మిక్కిలి అత్యంతకరమైన విషయం."

ఆందోళన విరమించాలని, దౌర్జన్య చర్యలకు స్వస్తి చెప్పాలని తెలంగాణా ప్రజలకు శ్రీ నిజలింగప్ప విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా నాయకులతో ప్రస్తుతం జరుపుతున్న చర్చలు "వాస్తవంగా సవరమైనవి" అని ఇచ్చు ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించడంవల్ల మరెటి ప్రయోజనం సిద్ధించగలదని తాను భావించడంలేదని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

"ఆంధ్రలోని మిత్రులు నన్ను అక్కడకు వెళ్ళమని కోరితే, వెళ్ళడానికి నాకెట్టి అభ్యంతరం లేదు" అని కూడా ఆయన అన్నారు.

తెలంగాణా సమస్య విషయమై శ్రీ నిజలింగప్ప చేసిన ప్రకటన పూర్తి పాఠం ఈ దిగువ విస్తృతమైనది.

"తెలంగాణా నాయకులకు, ఉద్యమకారులకు మధ్య జరిగిన చర్చలు ఎటి పరిణామాలను ఇవ్వలేదు ఇది చాలా దురదృష్టకరం.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సమయంలో ఏర్పరచుకొన్న ఒడంబడికను అమలుచేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరిని కనబరచడమే, తెలంగాణాలో ప్రస్తుత ఆందోళనకు కారణమని, తెలంగాణా నాయకులు చెప్పిన దానినిబట్టి తెలుస్తున్నది. తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రతినిధులకు కొన్ని హామీలు ఇవ్వడం అవసరమే. అందుకు వారు కూడా అంగీకరించారు. తెలంగాణాకు చెందిన మిగులు నిధులను తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి హెచ్చించాలని, తెలంగాణా అధికారులకు సర్వీసులలో కొన్ని ప్రాధాన్యతలు చూపాలని కోరుతూ ఇందుకు నిర్దిష్టమైన హామీలు ఇవ్వాలని తెలంగాణా నాయకులు స్పష్టంచేశారు.

మంత్రివర్గంలో కూడా తెలంగాణాకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం జరగలదు. ముఖ్యమంత్రి పదవిగాని, ఉప ముఖ్యమంత్రి పదవిగాని వారికి ఇవ్వడం జరగలదు."

బ్రహ్మపుత్రానదిలో ఎనిమిదిమంది మునక

దిబ్రూగర్, జూన్ 24— పొంగిపొరలుతున్న బ్రహ్మపుత్రానదిలో రెండు పడవలు మునిగిపోయాయి సందర్భంగా ఎనిమిది మంది మరణించి వుంటారని అనుమానిస్తున్నారు.

మరి ముగ్గురిని పడవవాడు రక్షించాడు.

దక్షిణ వియత్నాంలో ఎన్నికల సమస్య

సైగాన్, జూన్ 24— ఎన్నికలను 1971 లోగా నిర్వహించడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించే అవకాశం లేదని దక్షిణ వియత్నాం విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నిన్న స్పష్టంచేశారు.

ఒక వార్తా సంస్థ వెలడించిన వార్తను ఆయన ఖండించాడు.

"రాజ్యాంగం సవరణ విషయంలో వియత్నాం రిపబ్లిక్ వైఖరిలో ఎట్టి మార్పులేదు. అన్ని ఎన్నికలను ప్రస్తుతమున్న చట్టాలు, నిబంధనల ప్రకారమే అధ్యక్షతనం నిర్వహించడం జరుగుతుంది" అని విదేశాంగశాఖ తరపున ఆయన నేడొక ప్రకటనచేశారు.

వియత్నాంగను దక్షిణ వియత్నాం ఎన్నికలలో చేర్చడం ఎలా అన్న సమస్య ప్రస్తుతం వియత్నాం యుద్ధానికి రాజకీయ పరిష్కారం అన్వేషించే విషయంలో ప్రెసిడెంట్ గుయెన్ వాన్ థియూను వేధిస్తున్నది.

అయితే ఇందుకు ఉద్దేశించిన బిల్లును పార్లమెంటు ఉభయ సభ్యులు మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించి, ప్రెసిడెంట్ సంతకం చేసిన పక్షంలో ఎన్నికలను 1971 లోగానే రాజ్యాంగాన్ని ఉల్లంఘించకుండా నిర్వహించవచ్చు.

మియామిలో విమాన ప్రమాదం

పదిమంది మృతి

మియామి, జూన్ 24— దొమెక్ రిపబ్లిక్ గిల్ది. పి. 4 పరకుల రవాణా విమానం నిన్న ఇక్కడ వీధిలో కూలిపోయింది.

ఈ ప్రమాదంలో కనీసం పదిమంది మరణించారు. 12 మంది గాయపడ్డారు. అయి మృతదేహాలు రోడ్డుపై పడివున్నాయని పోలీసు అన్నారు.

విమాన సిబ్బంది వలుగురు, వీధిలో వున్న ఆరుగురు మరణించారు.

మృతుల సంఖ్య పెరగవచ్చునని పోలీసులు అన్నారు.

కూలిపోయిన విమానం శిథిలాలు పెక్కు కార్లు, లారీలపై పడి వాటికి నష్టం కలుగజేశాయి. విమానం కూలిన ప్రదేశం వాణిజ్య కేంద్రం.

పశ్చిమ జర్మనీ నుంచి 90 వేల టన్నుల గోధుమ దిగుమతి

బాన్, జూన్ 24— పశ్చిమ జర్మనీ ఇండియాకు త్వరలో 90,000 టన్నుల గోధుమ సరఫరా చేయనున్నది.

64,000 టన్నుల గోధుమ నవ్వయికి సంబంధించిన ఒప్పందంపై న్యూఢిల్లీలో త్వరలో సంతకాలు జరుగుతాయని పశ్చిమ జర్మనీ అర్థికశాఖ ప్రతినిధి వెల్లడించారు. దానికి తోడు మరొక 26,000 టన్నుల గోధుమ కూడా పశ్చిమ జర్మనీ ఇండియాకు సరఫరా చేస్తుంది. కామన్ మార్కెట్ సహాయ పథకం కింద గోధుమను ఇండియాకు యిస్తున్నారు.

దక్షిణ ఎమెన్ ప్రెసిడెంట్ రాజీనామా

లీరూట్, జూన్ 24— దక్షిణ ఎమెన్ ప్రెసిడెంట్ ఖ్వాటాన్ మహమ్మద్ అరీత బాధ మొన్న రాజీనామా చేశారు. అధికార పక్షమైన నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌లో అధికారం కోసం పోరాటం అయిదురోజుల పాటు జరిగిన పిదప, ప్రెసిడెంట్ తన రాజీనామా సమర్పించారు.

1967 నవంబర్‌లో బ్రిటన్ నుంచి దక్షిణ ఎమెన్‌కు స్వాతంత్ర్యం లభించినప్పటి నుంచి. నేషనల్ లిబరేషన్ ఫ్రంట్‌లో అగ్రస్థానాన్ని ప్రెసిడెంట్ అరీతబాధ కైవసం చేసుకొంటూ వచ్చారు.

ఒక విజ్ఞప్తి

నేటి కల్లోలభరిత పరిస్థితులలో ఒకరిభావాలను ఒకరికి తెలియజేయడం నైతిక బాధ్యతకన్నా ఎక్కువనే చెప్పాలి. మేము సేవచేస్తున్న ప్రజలకు ఒక ప్రత్యక్ష విజ్ఞప్తి చేస్తున్నాము.

మా దక్షిణ మధ్య రైల్వే సర్వీసుల గురించి తలపనితలంపుగా చేసిన అభ్యర్థనలను పరిష్కరించడానికి మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాము.

అన్ని రాజకీయ, ప్రాంతీయ, మరియు భాషా విషయకమైన ఆందోళనలను నివారింపజేయడం మరియు ప్రజలకు రవాణా సౌకర్యాలను కలిగించే కర్తవ్యానికి హృదయపూర్వకంగా మమ్మలను అంకితం చేసుకొనడమే మా యొక్క వాస్తవమైన విధానము

రైల్వేలు, వాటి అమాయకులైన ప్రయాణీకులు మాత్రమే బహిరంగ వినాశకాండకు గురి అవుతున్నప్పుడు మాకు రక్షణ కలుగచేసేవారు మేము సేవచేస్తున్న ప్రజలు మాత్రమే. రైలుమార్గంలో ప్రతి అంగుళం దూరానికి గస్తీ ఏర్పాట్లు చేయడం సాధ్యంకాదు.

వాస్తవంగా పిష్‌ప్లేట్లను తొలగిస్తున్న కొద్దిమంది వక్రవర్తనులైన ప్రజలుతప్ప ఇంకెవరు రైళ్ల సాధారణ రక్షణను మరియు భద్రతను పునరుద్ధరింపజేయడానికి దోహదంచేయలేరు.

ఇటీవల సంభవించిన పేనుతుపాను ఈ ప్రాంతంలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగించింది. మిగిలిన కొద్ది సౌకర్యాలకు కూడా, ఎట్టి రాజకీయ లేదా తదితర ప్రయోజనాల సాధనకోసం, అడ్డంకులు కలిగించినట్టయితే కార్యకలాపాలన్నీ స్తంభించగలవు

రేయింబవళ్ళు గస్తీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నందున, డ్రైవర్లు, గ్యాంగ్‌మన్, మిగతావారి అప్రమత్తతవల్ల పెక్కు ఘోర ప్రమాదాలు తప్పిపోయాయి. మరియు ఇటీవల జడ్‌చర్ల-మహబూబ్‌నగర్ మధ్య సికిందరాబాద్, బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ కూడా వినాశకాండకు గురికాకుండా తప్పించుకున్నది

ఇంతవరకు ఇట్టి ఘోరప్రమాదాలు అదృష్టం వుండడంవల్లనే తప్పిపోవడం జరిగింది. అయితే ఇట్టి స్థితి నిరవధికంగా కొనసాగుతుందని మనం భావించలేము.

అమాయక ప్రజలు, ప్రత్యేకించి స్త్రీలు, పిల్లల ప్రాణాలతో చెలగాటమాడరాదని, జాతి జీవనాన్ని కొనసాగించడం మరింత అసాధ్యం చేయరాదని నేను ప్రజలకు, ప్రత్యేకించి వక్రవర్తనులైనవారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎస్. ఎస్. స్వామినాథన్,
జనరల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే.

పచ్చని పైరుల విప్లవానికి

ట్రాంబేవారి కానుక

సుఫల 20:20:0
సుఫల 18:18:9
సుఫల 15:15:15

ఎరువులలో అత్యుత్తమమైనవి పసిడి పంటలకూ, అధిక దిగుబడులకూ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ట్రాంబే యూనిట్‌నుండి మీకై తేబడ్డాయి. వివిధ్న అవసరాలకు తగినట్లు మూడు రకాల మిశ్రమాలుగా సుఫల వస్తున్నది. మీ అవసరాలకు ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న మా అనుమతి పొందిన డీలర్లను సంప్రదించండి.

ఈ మిశ్రమాలలో మీ పొలంకు చక్కగా తగినదేదో తెలుసుకొనుటకూ, మా ఉచిత సేద్య సలహాలకూ క్రింది చిరునామాకు వ్రాయండి.

ఎగ్రోనమిస్ట్
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి., ట్రాంబే యూనిట్
5-10-173., పత్తెఘర్ కోట్ల, హైదరాబాదు
ఫోన్: 37616

సవరణ

1969 – 70 వ సంవత్సరానికి టాప్సు రిటర్నుల ఫారములను దాఖలు చేశారా ?

22 – 6 – 69 తేదీ 'ఆంధ్రజ్యోతి' 6 వ పేజీలో ప్రకటించిన పై ప్రకటనలో మొదటి పేరాను యీ క్రింది విధంగా సవరించి చదువుకోవాలి.

"1969 — 70 వ సంవత్సరానికి మీ ఆదాయపు పన్ను / సంపద పన్నుకు సంబంధించిన వివరాలను, జూన్ 30, 1969 లోపుగా మీకు అందిన్నట్లయితే మీకు తెలుసునని భావిస్తున్నాము. మీకు వ్యాపారమునుండి లేక వృత్తినుండికూడా ఆదాయము వస్తున్నట్లయితే ఇన్‌కంటాక్స్ రిటర్నులు ఆలస్యం అయినట్లయితే కాలం నుండి ఆరునెలలలో లేక 30 జూన్ 1969 నుండి (ఏది అవ్యవధిగా వస్తుందో అది) పైన చెయవలయును."

davp-69/122.

సికిందరాబాద్‌లో ప్రశాంతంగా సామూహిక సత్యాగ్రహం

(1 వ పేజీ తరువాయి)

జైలీలు వుండే ప్రదేశంలోని స్నానం చేసేందుకు ఇచ్చిన సత్యాగ్రహులను వెళ్ళనీయనందు వల్ల సంపూర్ణ ప్రారంభమైనదని కొందరు అంటున్నారు.

జైలీలుగా తాము అనుభవిస్తున్న బాధలు చూసి, జాలి పడడానికి బదులుగా సత్యాగ్రహులు తమను నానా దుర్భాషలు ఆడుతున్నారని జైలీలు నిర్యాదు చేశారు.

ప్రత్యేక తెలంగాణా కోసం నానా అగ్రాట్లనడి పేల మంది సత్యాగ్రహం చేస్తున్నారన్న విషయం గ్రహించక, ఇపుడంతా తమకు వచ్చినట్లు తమ తిండి, తమ దుస్తులు మాత్రమే చూసుకొంటున్న జైలీల వల్ల ద్వేషభావంలేక మరేమి వుంటుందని సత్యాగ్రహులు నిర్యాదు పేస్తున్నారు.

ఉద్రిక్తత పరిస్థితి

ఆబిడ్స్ ప్రాంతంలో సందులు గొందులతో సహా రెండుమైళ్ళ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది.

పోలీసులు పెక్కు వ్యాయాలు బాష్పవాయు ప్రయోగం చేసి ప్రదర్శకులను సందులలోకి తరిమివేశారు.

అప్పుడు సైనిక దళాలను పిలిచిందారు. సైనిక దళం ఆ ప్రాంతంలో "రూట్ మార్చి" చేశారు.

చిన్న ఆడు పేల మంది పాల్గొన్న సత్యాగ్రహం ప్రశాంతంగా జరుగగా నేడు దౌర్జన్య చర్యలకు దిగింది. ఆబిడ్స్‌లోని రాష్ట్ర సమగ్ర వాదాలకు కేంద్రమైన చెన్నపురి హోటల్ నుంచి రెచ్చగొట్టే చర్యలు జరిగినట్లు ప్రజాసమితికి చెందిన శ్రీమతి మల్లాదేవిరెడ్డి ఆరోపించారు. సమితికి చెందిన ఒక వలంటీరు పోస్టరును హోటల్ గోడకు అంటించడానికి ప్రయత్నించగా హోటల్‌నుంచి ఒకరు బయటకు వచ్చి రాతితో ఆ వలంటీరును కొట్టినట్లు ఆమె ఆరోపించారు.

కోపోద్రిక్తులైన ప్రదర్శకులు హోటల్‌లోకి చొరబడ్డారని ఆపై అన్నారు. హోటల్‌లో పనిచేసు, విలువైన ఇతర సామాగ్రిని బయటికి తీసుకొచ్చి తగులబెట్టారు.

హోటల్ భవనంలోని దుకాణాలలో కూర్చున్న కొందరు కారుపూడిని పట్టినట్లు కూడా ఆరోపించబడుతున్నది.

దానితో సమితి వలంటీర్లు వారిపై దాడి చేశారు. అయితే పోలీసులు వారిని పట్టుకొని దగ్గరలో వున్న పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు.

రెచ్చగొట్టే చర్యలు జరిపిన వారిని అరెస్టు చేయాలి లేదా వారిని విడిచిపెట్టాలని కోరారు. ప్రదర్శకులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. వారిని విడిచిపెట్టినట్లయితే వారి విషయం తాము చూసుకొనగలమని ప్రదర్శకులు హెచ్చరించారు.

ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

సమితినాయకుని ఆరోపణ

నేటి దౌర్జన్య చర్యలకు పోలీసులుకారణమని ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి ఆరోపించారు.

పరిస్థితికి తగినట్లుగా పోలీసులు వ్యవహరించలేదని ఆయన ఆరోపించారు. నిన్నటివలెనే సత్యాగ్రహం ప్రశాంతంగా జరిగేది. అయితే హోటల్ నుంచి రెచ్చగొట్టే చర్యలు జరగడంలో పరిస్థితి విషమించినది అనుచు ఆరోపించారు.

సత్యాగ్రహం

ఇంతకు పూర్వం వందల సంఖ్యలో సత్యాగ్రహులు ఆబిడ్స్ సెంటర్‌కు వచ్చారు. అయితే వారిని అదుపులోకి తీసుకొనడంలో పోలీసులకు కొంత కష్టమయింది. వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళడానికి బాహాబాహి లేపు అందుచేత ఈ వ్యవహారి వేలాది ప్రదర్శకులు అక్కడ గుమిగూడారు.

సికిందరాబాద్‌లో సామూహిక సత్యాగ్రహం ప్రశాంతంగా జరిగింది

సుభాస్‌బోసు విగ్రహంవద్ద సత్యాగ్రహం

రైల్వేస్టేషనుకు ఎదురుగా వున్న సుభాస్ చంద్రబోసు విగ్రహంవద్ద వేలాది సత్యాగ్రహులు శ్రీలు పురుషులు విడివిడి బృందాలుగా వచ్చారు.

వారు సుభాస్‌రోడ్, కింగ్స్‌వేలో ఊరేగింపుగా వెళ్ళారు. అక్కడనుంచి ఆర్డ్స్ కైన్స్ కాలేజికి వెళ్ళి అక్కడి నుంచి మారేడ్‌పల్లిలోని కోర్టు కార్యాలయాల వైపుకు వచ్చారు.

సత్యాగ్రహులు పట్టువదలగా పోలీసులు అనేకమందిని అరెస్టు చేశారు.

అంధ్యకర నినాదాలు

ఊరేగింపులో చేరిన కార్మికవర్గం శ్రీలు అసభ్యకరమైన నినాదాలను చేశారు. ప్రజానికి కూడా వారు నిందించారు. సికిందరాబాద్ ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ నరసింహకృష్ణ సత్యాగ్రహులను అభినందించారు. ఊరేగింపు బయలుదేరినప్పుడు శ్రీ ఎం. నారాయణ, ఇతరులు కూడా అక్కడ వున్నారు.

లాఠీచార్జి

పోలీసు స్టేషన్‌కు ప్రదర్శకులు వచ్చి నప్పుడు జరిగిన లాఠీచార్జిలో దాదాపు 12 మంది గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

స్కూటర్ దహనం

ఆబిడ్స్‌లోని హోటలీ పై ప్రదర్శకుల దాడి సందర్భంలో కొన్ని వైకిళ్ళను, ఒక స్కూటరును కూడా ప్రదర్శకులు బయటకు తీసుకొచ్చి తగులబెట్టారు.

దగ్గరలో వున్న పుస్తకాల షాపులోని పుస్తకాలను కూడా తగులబెట్టారు.

"ఈ రేఖ దాటితే కాల్చివేస్తాము"

"ఈ రేఖ దాటితే కాల్చివేస్తాము" అని వ్రాసిన ఎర్రని చేనరను సైనికదళాలు తమతో తీసుకొచ్చారు.

సైనికదళాలు రావడంతోనే ప్రదర్శకులు వెనుకకు మళ్ళారు. కీలకమైన స్థానాలలో సైనికులున్నారు.

సాయుధులైన పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్నారు.

మధ్యాహ్నం 1-00 గంటకు ఆబిడ్స్‌లో మొత్తంమీద ప్రశాంత పరిస్థితి ఏర్పడింది.

గాడిదల ఊరేగింపు

చిక్కడపల్లి ప్రాంతంలో బారికలు గాడిదల ఊరేగింపు జరపడం నేటి సత్యాగ్రహంలో విశేషత.

బారికం ఊరేగింపుకు ధనుమతి వాయు తత్వం వహించారు. ఊరేగింపులో పాల్గొనేందుకు శ్రీ జి. వెంకటస్వామి, కాసు వచ్చారు. శ్రీ టి. అంజయ్య కూడ పాల్గొన్నారు.

కొమ్మిడి గాడిదలు ఎనిమిదిమంది తెలంగాణా మంత్రులకు, ముఖ్యమంత్రికి ప్రాతినిధ్యం వహిస్తాయని ప్రదర్శన నిర్వాహకులు పేర్కొన్నారు.

హోటల్ ముందు సైనికుల గస్తీ

ప్రదర్శకుల దాడికి గురైన రెండు హోటల్స్ ముందు సైనికులు గస్తీ వుండారు.

పోలీసులు సినిమా హాల్ ఆవరణలో ప్రవేశించి, అక్కడి తిండారుకొన్ని ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం చేశారు.

ప్రదర్శకులు అప్పుడు వీధులలోకి, సందులలోకి వెళ్ళి పోలీసులపై రాళ్ళు రువ్వారు.

ఆబిడ్స్‌లో హోటల్‌వద్ద సంఘర్షణ

ఆబిడ్స్‌లోని హోటలీవద్ద జరిగిన సంఘర్షణలో ఒకరికి స్వల్పంగా గాయం తగిలిందని, ఒకడు కత్తి దూసినందున ఈ గాయం తగిలిందని ప్రజాసమితి వర్గాలవారు ఆరోపించారు.

తమలోని వారి రక్తాన్ని కళ్ళజూసిన సత్యాగ్రహులు మరింత రెచ్చిపోయి నిప్పుకణికలు చిగురుగొడుతున్నారు.

హైదరాబాద్‌లో 3600 మంది అరెస్టు

హైదరాబాద్, జూన్ 24 — ప్రత్యేక తెలంగాణా కోసం జరుగుతున్న సామూహిక సత్యాగ్రహం సందర్భంగా ఆంధ్ర నగరాలలో నేటి సాయంత్రం వరుసగు గంటలవరకు 3 600 మంది అరెస్టు అయారు

ఖమ్మం జిల్లాలో 540 మంది అరెస్టు

ఖమ్మం, జూన్ 24 — శ్రీ పసుపులేటి నాగేశ్వరరావు నాయకత్వాన ఎర్రగడ్డలో నేటి ఉదయం నడుగుల ఆత్మకెట్లు, 14 మంది మహిళలు 281 మంది ప్రజాసమితి, విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యులు సత్యాగ్రహం చేసి అరెస్టు అయినట్లు జిల్లా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ కవిరాజమూర్తి తెలియచేశారు.

ఇల్లెందు తాలూకాలో 17 మంది మహిళలు, 70 మంది ప్రజాసమితి, విద్యార్థి కార్యాచరణ సమితి సభ్యులు నేడు సత్యాగ్రహంచేసి అరెస్టయారు

వీరు కాక, 150 మంది సత్యాగ్రహులను ఇల్లెందు నుండి మైళ్ళ దూరంగల అనిశెట్టికి తీసుకు వెళ్ళి వదిలిపెట్టి శ్రీ కవి రాజమూర్తి తెలియచేశారు.

నల్గొండలో లోయర్ డివిజన్ గుమస్తా అరెస్టు

పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను గాయపరచడనే ఆరోపణపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 — పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్‌పై చాకుతో దాడిచేసి, అతనిని గాయపరిచినందుకు లోయర్ డివిజన్ గుమస్తాను నల్గొండలో అరెస్టు చేసినట్టు ఇక్కడకు అందిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

హత్యాప్రయత్నం చేశారని, గాయపరచడనే ఆయన కేసు పెట్టారు.

ఆ గుమస్తా నల్గొండజిల్లా ఎస్.జి.టి.ల సంఘం కార్యవర్గం సభ్యులు కూడా.

50 వేల మంది సత్యాగ్రహం

ప్రజాసమితి వర్గాలు చెబుతున్న దానిని బట్టి తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలలోను నేటి సాయంత్రంవరకు 236 ప్రదేశాలలో 50 వేల మంది సత్యాగ్రహంలో పాల్గొన్నట్లు తెలుస్తున్నది. వీరిలో 12వేల మంది మహిళలు, 17 వేల మంది విద్యార్థులు వున్నారు.

పదివేల మంది అరెస్టు

నేటి మధ్యాహ్నానికి వివిధ ప్రదేశాలలో మొత్తం పదివేల మంది అరెస్టయారు. వీరిలో రెండువేల మంది స్త్రీలు.

మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో 18 వేల మంది

మహబూబ్‌నగర్ మెదక్‌జిల్లాలలో 18 వేల మంది సత్యాగ్రహం చేశారు. వీరిలో 36 వందల మంది మహిళలున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు నాలుగు వేల మంది అరెస్టయారు.

అరెస్టయిన సత్యాగ్రహులను దగ్గరలో వున్న పారశాలలకు, పోలీస్ స్టేషన్ భవనాలకు తరలించడానికి అందిన వివిధ వాహనాన్ని ఉపయోగించుకున్నారు.

సత్యాగ్రహంలో వేలాది కార్మికుల చేరిక

నేటి సత్యాగ్రహంలో ముఖ్య విశేషం వేలాది పారిశ్రామిక కార్మికులుకూడా సత్యాగ్రహంలో పాల్గొనడం. ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు గ్రామాలలో వేలాది కార్మికులు సత్యాగ్రహం చేశారు.

ఆదిలాబాద్ జిలాలో నాలుగు వేల మంది సత్యాగ్రహం

ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం నాలుగు వేల మంది నేడు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. జిల్లాలోని 23 గ్రామాలలో పట్టణాలలో నేడు సత్యాగ్రహం జరిగింది.

గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్స్ నేడు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

ప్రజాసమితి నాయకుల అభినందన

ప్రజాసమితి ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. నరసింగరావు, శ్రీ ఎస్. వెంకట్రామరెడ్డి, జి. వెంకటస్వామి సత్యాగ్రహులను అభినందించారు.

రైలుమార్గంపై సత్యాగ్రహం

కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిలాలలో పలుచోట్ల రైలుమార్గంపై సత్యాగ్రహం జరిగింది.

శ్రీ పులారెడ్డి ఆరోపణ

ప్రభుత్వం అడ్డుకు తెచ్చిన గూండాలు ఆబిడ్స్‌లో ఒక హోటల్ భవనం పైనుంచి పోలీసుల సమక్షంలో దాడి చేశారని శ్రీ పులారెడ్డి ఆరోపించారు. కొందరు సత్యాగ్రహులు మరింత రెచ్చిపోయి నిప్పుకణికలు రగిలించారు. ఆంధ్ర, తెలంగాణ ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలను చెడగొట్టే చర్యలకు దిగారు. అసమానాలకు తావు ఇవ్వరాదు

ఇంటినగరాలలో ఆంధ్రులలో విశ్వాసం పురుద్ధరించడానికి కృషిచేయవలసిందిగా తెలంగాణా నాయకులను కోరుతున్నాను. ఆంధ్రుల వలసను అరికట్టాలి.

ప్రధాని, హోంమంత్రి హైదరాబాద్ సందర్శన

"ఇటీవల హైదరాబాద్ సందర్శించిన ప్రధాని, హోంమంత్రి ఈ ఉద్యమం ఉధృతి ప్రజల మనోభావాలను అవగాహన చేసుకొనివుంటారు. ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కూడా ఢిల్లీలో తెలంగాణా నాయకులతో చర్చల సందర్భంలో పరిస్థితి ఎంత తీవ్రరూపంలోవున్నదో అర్థంచేసుకొనివుంటారు.

"ఈ పరిస్థితి తీవ్రతదృష్ట్యా ఈ సమస్యకు ఎత్తుగడే ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనవలసిందిగా కేంద్రనాయకులను మరోకసారి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ విషయంలో ఇంకా ఎట్టి జాప్యంజరిగినా హానికరం కాగలదు."

పెరగకుండా ప్రజాసమితి నాయకులు కట్టుదిట్టంచేశారు.

చిన్న కొట్టులలో లూటీచేయవలసి రావడంతో నేడు పోలీసులు మందుగానే జాగ్రత్త వహించి సత్యాగ్రహులను కొట్టులకు తీసుకు వెళ్ళకుండా పోలీసు కంట్రోల్ రూము దగ్గరే విచారణను ఏర్పాటుచేశారు.

నగరంలో ప్రశాంతత

ఇన్ని వేలమంది సత్యాగ్రహులు నగరంలో అన్ని ప్రాంతాలలో గుమిగూడి లారీలలో తిరుగుతున్నప్పటికీ, ఆబిడ్స్‌వద్ద బాష్పవాయు ప్రయోగం జరిగినప్పటికి నగరంలో వాతావరణం ప్రశాంతంగా వుంది.

ప్రముఖ మహిళల పర్యవేక్షణ

శ్రీమతులు సుశీలనారెడ్డి, శర్మిష్ఠారెడ్డి, శమంతారెడ్డి నగరంలో పలు ప్రాంతాలలో తిరుగుతూ శ్రీ సత్యాగ్రహుల క్షేమం వరుసగా ఏర్పాటుచేశారు.

ప్రజాసమితి నాయకులతోపాటు పోలీసులుకూడా ఎంతో దాక్షిణ్యంతో ఓర్పుతో వ్యవహరించి పరిస్థితి ఉధృతి తప్పకుండా జాగ్రత్త పడ్డారు.

తెలంగాణా సమస్యకు సత్వర పరిష్కారం

కేంద్ర నాయకులకు శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

ఏమాత్రం జాప్యం జరిగినా హానికలుగగలదని కూడా హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 24 —

తెలంగాణా సమస్యకు ఒక ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించవలసిందిగా కేంద్ర నాయకులకు కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య గారు నేడు విజ్ఞప్తి చేశారు.

సమస్య తీవ్రత దృష్ట్యా, సత్వర పరిష్కారం అవసరమని, ఎట్టి జాప్యం జరిగినా హానికరం కాగలదని శ్రీ సంజీవయ్య హెచ్చరించారు.

శ్రీ సంజీవయ్య, నేడొక ప్రకటన చేస్తూ ఇంకా ఇలా అన్నారు.

"తెలంగాణా నాయకులకు, కేంద్ర నాయకులకు మధ్య జరిగిన చర్చలు విఫలమైనట్లు, తద్వారా తెలంగాణాసమస్య పరిష్కారవకాశాలు మరింత సన్నగిల్లినట్లు తెలుసుకుని ఎంతోవిచారం చెందుతున్నాను. సలుగురు తెలంగాణా నాయకులు - శ్రీయుతులు రామచంద్రారెడ్డి, చొక్కారావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, డాక్టర్ చెన్నారెడ్డి, ముఖ్యంగా శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీ చెన్నారెడ్డిలను కేంద్ర నాయకులతో సంప్రతింపులకు ఢిల్లీ రప్పించడం చాలా దుర్లభమైనది, అయితే చివరకు వారు ఢిల్లీ వచ్చి, పదుగురోజులపాటు సమ్మోదావహ వాతావరణంలో చర్చలు జరిపి, సమస్య పరిష్కారం కాగలదని ఆశలు కల్పించడం జరిగింది. అయినా దురదృష్టవశాత్తూ ఢిల్లీ చర్చలు ప్రతిష్టంభనతో ముగిసాయి ఆందోళన స్వభావం గురించి, వాస్తవ పరిస్థితి గురించి చెప్పడానికి తెలంగాణా నాయకులు వచ్చిన అవకాశం ఈ క్రింది పత్రికాశాఖ విచ్చింది.

"కేంద్ర నాయకత్వంలో మొదటి వున్నంత కాఠిన్యం తొలగిపోయి, సదవగాహనకు అవకాశం ఏర్పడింది. అంతే కాకుండా తెలంగాణా సమస్యపై నిర్దిష్టంగా ఎట్టి తీర్మానాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించలేదు. పైగా తెలంగాణా నాయకులతో సంప్రదించడానికి శ్రీ నిజలింగప్పకు అధికారమివ్వడం జరిగింది. తెలంగాణా పి. సి. సి. ఏర్పాటు చేసి సందుకు, తెలంగాణా కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణచర్య గైకొనే సమస్యను ప్రస్తుతానికి విరమించడం జరిగింది."

"తెలంగాణా ఆందోళనకు సంబంధించిన పరిణామాలను నేను జాగరూకతతో గమనిస్తున్నాను. ఈ ఆందోళన రోజురోజుకు పెరిగి, గ్రామాలకు వ్యాపించింది. ఈ సమస్యకు సత్వరమే పరిష్కారం కనుగొనని పక్షంలో ఆందోళన దౌర్జన్యరూపం దాల్చగలదని భయపడుతున్నాను.

ఆంధ్ర ప్రాంతంవారి వలస

"ఆంధ్రనగరాలలోని ఆంధ్ర ప్రాంతాల వారు తమకు భద్రత లేదన్న భావంతో అక్కడినుంచి వెళ్ళిపోతున్నట్లు తెలియవచ్చింది. ఇది చాలా బాధాకరం. ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలను చెడగొట్టే చర్యలకు దిగారు. అసమానాలకు తావు ఇవ్వరాదు

ఇంటినగరాలలో వున్న ఆంధ్రులలో విశ్వాసం పురుద్ధరించడానికి కృషిచేయవలసిందిగా తెలంగాణా నాయకులను కోరుతున్నాను. ఆంధ్రుల వలసను అరికట్టాలి.

ప్రధాని, హోంమంత్రి హైదరాబాద్ సందర్శన

"ఇటీవల హైదరాబాద్ సందర్శించిన ప్రధాని, హోంమంత్రి ఈ ఉద్యమం ఉధృతి ప్రజల మనోభావాలను అవగాహన చేసుకొనివుంటారు. ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కూడా ఢిల్లీలో తెలంగాణా నాయకులతో చర్చల సందర్భంలో పరిస్థితి ఎంత తీవ్రరూపంలోవున్నదో అర్థంచేసుకొనివుంటారు.

"ఈ పరిస్థితి తీవ్రతదృష్ట్యా ఈ సమస్యకు ఎత్తుగడే ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనవలసిందిగా కేంద్రనాయకులను మరోకసారి విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ విషయంలో ఇంకా ఎట్టి జాప్యంజరిగినా హానికరం కాగలదు."

డాక్టర్ చెన్నారెడ్డి హైదరాబాద్ రాక

(1 వ పేజీ తరువాయి)

ఉభయ ప్రాంతాల ప్రజలమధ్య పైత్యమ్యాలు పెరగకుండా కేంద్రం సత్వర చర్య గైకొనాలని ఆయన తిరిగి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌లో ఘన స్వాగతం

హైదరాబాద్, జూన్ 24 — ఢిల్లీ చర్చలు ముగిసి చూసి నేటి మధ్యాహ్నం తిరిగి వచ్చిన తెలంగాణా ప్రజాసమితి చైర్మన్ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, తెలంగాణా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీకి ప్రహ్మాండమైన స్వాగతం లభించింది.

బేగంపేట విమానాశ్రయం నుంచి తెలంగాణా మహానగర ఆఫీసు వరకు ముందుగా మోటారు సైకిళ్ళు, స్కూటర్లు, తమవాహనాలు వచ్చారు. కారు, లారీలలో తెలంగాణా వాదులు ఊరేగారు.

సికిందరాబాద్‌లో రాష్ట్రపతి రోడు, టాంకుబండ్, సెక్రటేరియట్, పోలీసు కంట్రోలు రూము ముందుగా ఆబిడ్స్, కోటీ సుల్తాన్ బజారుగుండా ఈ ఊరేగింపు సాగింది.

దారిపొడుగునా ప్రజలు ఊరేగింపు తిలకించారు. వేలమంది తెలంగాణా; చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్ జిందాబాద్, త్యాగాలచేసి తెలంగాణాను సాధిస్తాం వంటివినాదాలు మిన్నుముట్టాయి.

దారిలో మధ్య చెన్నారెడ్డి కారుమీద అయనకు, కొండా లక్ష్మణ్‌కు అనేకమంది పూలమాలలు వేశారు.

హసన్‌పర్తివద్ద జి. టి కి అవరోధం

ఇంజన్ కాటిల్ గార్డుకు స్వల్ప నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 — దక్షిణ మధ్యరైల్వే భద్రీపేట బల్లార్షా సెక్షన్‌లో 16వ నెంబరు ఢిల్లీ ముంబాయి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నేడు హసన్‌పర్తి స్టేషన్ దగ్గిపిస్తూ వుండగా రైలు పట్టాలపై అవరోధంగా పెట్టబడిన ఉక్కు స్లీపర్ పైనుంచి వెళ్ళిపోయింది.

ఇంజన్ కాటిల్ గార్డు స్వల్పంగా దెబ్బ తిన్నది. అంతకు మినహా ఎట్టి నష్టంజరుగలేదు

సికిందరాబాద్-వాడి సెక్షన్‌లో గొడం గూడ మైలారం స్టేషన్ మధ్య రైలు మార్గానికి అవరోధంగా బండరాళ్ళు పెట్టారు. దానిని గూడ్సు రైలు గూడ్సు డ్రైవరు రైలును ఆపి అవరోధాలను తొలగించారు.

సికిందరాబాద్-పుర్లి - వైజ్యనాథ్ సెక్షన్‌లో, బాకిపేట-బల్లార్షా సెక్షన్‌లోని హసన్‌పర్తి రోడ్ స్టేషన్ అవతల పెట్టిన అడ్డుకట్టలు తొలగించారు.

వాగులపలి, శంకరపల్లి స్టేషన్లమధ్య 328 సికిందరాబాద్ పూనా ప్యాసింజరుబండి. పట్టాలకు అడ్డంగా సీసరను పెట్టినందువల్ల బండిని 17 నిముషాలపేపు నిలిపివేయవలసి వచ్చింది.

కేంద్రనాయకుల వైఖరిలో మార్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 23 — తెలంగాణా పరిస్థితి తీవ్రతను గుర్తించవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను మాజీ అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటసుబ్బయ్య అభ్యర్థించారు. ఈవిషయంలో శ్రీ మురార్జీదేశాయ్, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ వైఖరిని మార్చుకోవాలని కూడా వారు కోరారు.

తెలంగాణా సమస్యపట్ల కేంద్ర నాయకుల వైఖరిలో మార్పు వచ్చినదనడంలో కూడా ఎట్టి సందేహంలేదు.

కాంగ్రెసు కార్యవర్గం సమావేశమైనప్పుడు రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనను, ప్రత్యేక తెలంగాణావాదనను తిరస్కరిస్తూ, శ్రీ ప్రహ్మానందరెడ్డిపట్ల పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ తీర్మానం చేయాలని అనుకున్నారు. అయితే ఆ తర్వాత అట్టి తీర్మానం చేయలేదు.

అంతేకాకుండా తెలంగాణా కాంగ్రెసు వాదులపై క్రమశిక్షణా చర్య గైకొనాలన్న ప్రతిపాదనను కూడా విరమించుకొనడం జరిగింది.

అయితే 'తర్వాత ఏమి చర్య గైకొనేది తెలంగాణాలో జరిగే పరిణామాలపై ఆధారపడి వుండగలదని అనుకుంటున్నారు

తెలంగాణా ఉద్యమం కొనసాగింపు

ఢిల్లీలో డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24 — ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టే వరకు తెలంగాణా ఆందోళనను కొనసాగించగలమని ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు స్పష్టం చేశారు

గత కొద్దిరోజులుగా తెలంగాణా నాయకుల అభిప్రాయాలు చిన్న కేంద్ర నాయకులు ఉద్యమం మరింత ఉధృతం కాకుండా నివారించడానికి తగు నిర్ణయాలు గైకొనవలసిన సమయం ఆసన్నమైనదని ఆయన చెప్పారు.

ఆందోళన కొనసాగిస్తున్న ప్రజలను ఆయన అభినందించారు.

కేంద్ర నాయకులతో చర్చలు జరిపిన డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండాలక్ష్మణ్‌లు ఒకే విమానంలో హైదరాబాద్ వెళ్ళారు.

"శ్రీ నిజలింగప్ప ప్రకటన ఉద్రిక్తత సడలింపుకు తోడ్పడబోదు"

హైదరాబాద్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చిన్న చేసిన ప్రకటన తెలంగాణాలో ప్రస్తుతపరిస్థితి మెరుగుపరచడానికి తోడ్పడబోదని డాక్టర్ చెన్నారెడ్డి, కొండా లక్ష్మణ్‌లు అభిప్రాయపడినారు.

శ్రీ నిజలింగప్ప ప్రకటన తమ లక్ష్యసాధనకు మరిన్ని త్యాగాలు చేయడానికి తెలంగాణా ప్రజలను ప్రోత్సహించడానికి మాత్రమే తోడ్పడగలదని శ్రీ కొండా లక్ష్మణ్ పేర్కొన్నారు.

జాతీయనాయకులు ప్రజాస్వామ్యం విలువలకు అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని గుర్తించగలరని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ పేర్కొన్నారు.

రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడానికి శ్రీ నిజలింగప్ప హృత్పూర్వకంగా వ్యతిరేకించడం లేదని, అయితే ఇది అందుకు తగిన సమయం కాదని భావిస్తున్నట్లుగా కనపడుతున్నదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ఆయన మాపాలుగా ఆందోళనను గమనిస్తూ, పరిస్థితి ఇంత అధ్వాన్నమైనప్పటికి కేంద్ర నాయకులు ఇప్పటికికూడా రాష్ట్రపతి పాలన ప్రవేశపెడతారని ఎందుకు అంగీకరించడంలేదో తనకు బోధపడడం లేదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

రాష్ట్రపతి పాలన కంటే రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని తాను కోరడం లేదని, ప్రస్తుతం నెలకొని వున్న వాతావరణంలో ప్రస్తుత ముఖ్యమంత్రి గాని, ఆయన వారసుడు గాని పరిస్థితిని అదుపులోకి తీసుకొనివీలవని గట్టిగా విశ్వసించే తాను రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని కోరుతున్నానని డాక్టర్ చెన్నారెడ్డి స్పష్టం చేశారు.

బెంగుళూరు ఎ.ఐ.సి.సి. రహస్య సమావేశం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప వెల్లడి

బెంగుళూరు, జూన్ 23 —

వచ్చే నెల ఇక్కడ జరగబోయే ఎ. ఐ. సి. సి. సమావేశపు చర్చలు జనాంతికంగా జరిగే అవకాశం వున్నదని అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ అన్నారు.

ఢిల్లీ నుంచి రాగానే విలేకరులతోమాట్లాడుతూ ఆదరణలో పెట్టగల నిర్దిష్ట కార్యక్రమాన్ని పరిపాలించడానికి ఈ సమావేశం సాధారణంగానే జరుగుతుందని అన్నారు.

పత్రికలందరు తమ అభిప్రాయాలను నిర్మొగమాటంగా వ్యక్తపరచాలన్న పట్టుదలతో ఆయన వున్నారు.

"కాంగ్రెసు వ్యాప్త రచన మూల ఆర్థిక కార్యక్రమం" సంగతి ఏమిటని అడుగగా వాటిలో కొన్నిటిని అమలు పరుస్తున్నామని అన్నారు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక ప్రాముఖ్యత నిస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

కేవలం వివాదాలతో మాత్రమే తృప్తి పడరాదని. "నిర్దిష్టమైన దాన్ని చేసి తీరాలి శ్రీ నిజలింగప్ప ఉద్ఘాటించారు.

ఆర్థిక కార్యక్రమాలను అమలు చేయడంలో సుస్పష్టమైన విధానం ఎ ఐ.సి.సి. పరంలో ప్రముఖంగా ప్రస్తావనకు రావచ్చునని కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

"నిజలింగప్ప పై పెద్దభారం పడింది"

శ్రీ మురార్జీ దేశాయి హైదరాబాద్ ప్రయాణం రద్దుపట్ల శ్రీ చొక్కారావు వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 24 —

శ్రీ మురార్జీ దేశాయ్ హైదరాబాద్ ప్రయాణం రద్దు కావడంవల్ల శ్రీ నిజలింగప్ప మీద పెద్ద భారం పడినదని తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు వ్యాఖ్యానించారు.

శ్రీ దేశాయ్ హైదరాబాద్ ప్రయాణం రద్దు అయినట్లు ప్రకటించిన వెంటనే తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు మాట్లాడుతూ 'ఇప్పుడు శ్రీ నిజలింగప్పమీద పెద్ద బాధ్యత వున్నది" అని అన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రకటన

తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీ దేశాయ్‌ని తాము నేటి ఉదయం కలుసుకున్నప్పుడు శ్రీ నిజలింగప్ప హైదరాబాద్ వచ్చి పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని కోరిన

ఔత్సాహిక నాటక కళాకారుల సంఘం

రాష్ట్ర స్థాయిలో స్థాపనకు బందరు సన్మాన సభలో శ్రీ పి సూర్యప్రకాశరావు సూచన

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

బందరు, జూన్ 24— రాష్ట్ర స్థాయిలో ఔత్సాహిక నాటక కళాకారుల సంఘాన్ని ఏర్పరచవలసిన ఆవశ్యకత కలదని మొన్న ఇక్కడ జరిగిన తమ సన్మానసభలో ప్రముఖ నాటకకళ పోషకులు శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు సూచించారు.

స్థానిక నాటక కళాకారుల సంఘం ఆధ్వర్యాన లయన్స్ క్లబ్బుగోడౌన్ జూబిలీహాలులో ఆంధ్ర ఔత్సాహిక నాటకరంగ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న ప్రముఖులు శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావును లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నరు డాక్టరు దాసిపర్తి సుబ్బారావు అద్భుతమైన సన్మానం జరిగినది.

శ్రీ నాదెళ్ళ పురుషోత్తమరావు సభను ప్రారంభిస్తూ శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు ఆంధ్ర నాటక కళాపరిషత్తుకు చేసిన అపూర్వమైన సేవలను కొనియాడారు.

తొలుత శ్రీ పరిటాల కొండ సుబ్బారావు స్వాగతం పలికారు.

సన్మానితుని మూడవ పద్నాలుగేళ్ల బంధు శ్రీ పడియాల చంద్రశేఖరరావు సన్మాన పత్రాన్ని చదివి సమర్పించారు.

కుమారి చెదువు జడకాలానికి ప్రార్థన చేశారు.

నేషనల్ థియేటర్సు, అక్కినేని నాగేశ్వరరావు కళామణి, ఆంధ్రఆర్టు థియేటర్సు, మచిలీపట్నం థియేటర్ పెట్టరీ, జనతా ఆర్టు థియేటర్సు, శ్రీ వెంకటేశ్వరా ఎమెచ్యూర్సు, వసంతవని థియేటర్సువారు సన్మానితుని పూలమాలాలంకృతుని చేశారు.

శ్రీ పి. వి. నారాయణరాజు ప్రసంగిస్తూ ఎంతో కాలంగా ఆంధ్ర నాటకకళ పరిషత్తుకు సేవచేసిన శ్రీ సూర్యప్రకాశరావుకు ఆ సంస్థలో స్థానంలేకపోవడం ఆంధ్ర నాటకరంగానికి చిన్నతనమని, విచారించవలసిన విషయమని విమర్శించారు.

శ్రీ చెరువు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, మంచి నాటకాలను ఏమికోసడంలో, వ్రాయించడంలో, ప్రదర్శించడంలో శ్రీ సూర్యప్రకాశరావు సిద్ధహస్తులని ఆభినందించారు.

ప్రముఖ దర్శక ప్రముఖుడు శ్రీ పసకా గోవిందరావు ప్రసంగిస్తూ శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు వల్ల ఆంధ్ర నాటకకళ పరిషత్తు తన స్థాయిని పెంచుకున్నదని, నీతి, నిజాయితీగల న్యాయవిర్దేతగా పరిషత్తులచేత, ప్రదర్శకులచేత ప్రశంసలను పొందిన ఏకైక న్యాయవిర్దేత శ్రీ సూర్యప్రకాశరావు ఒక్కరే అని వక్కాణించారు.

సన్మానితులు శ్రీ పోలవరపు సూర్యప్రకాశరావు తమకు జరిగిన సన్మానానికి ఉపకారిణుల కృతజ్ఞతలను తెలుపుతూ, ఆంధ్ర నాటక కళాపరిషత్తు తమకు అన్యాయం చేసినదని, ఆ సంస్థను నిందించడం భావ్యంకాదని, ఆంధ్రనాటక కళాపరిషత్తు పర్యాయపు సమావేశాన్ని ఏర్పాటుచేయించి, తీర్పులను అడిగి దానిని బాగుచేయడం అందరి కర్తవ్యమని హెచ్చరించారు.

సంఘం కన్వీనరు శ్రీ పి వి వి కోట వెంకటేశ్వరరావు వందనసమర్పణంతో సభ విజయవంతంగా ముగిసినది.

బందరులో తబలా విద్వాంసుని వర్ధంతి

(ఆంధ్రజ్యోతి వార్తలు)

బందరు, జూన్ 24. ఇక్కడి పురమందిరంలో రాజ్యగౌర సభ్యులు శ్రీ కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు అధ్యక్షతన ప్రముఖ తబలా విద్వాంసులు శ్రీ కడూరి నరసింహారావు తృతీయ వర్ధంతిని ఇటీవల జరిపారు.

స్థానిక సంగీత కళాసమితి సంయుక్త కార్యదర్శి శ్రీ జి వి. వి సుబ్బరాయశాస్త్రి మాట్లాడుతూ కర్ణాటక సంగీతానికి తబలాను తోడుంచేసే నూతనత్వం వచ్చిందని, కొత్త పోకడ కలదిగుందని, శిష్యులు, అభిమానులు కలసి తబలా పాఠశాలను ఏర్పాటు చేసి శ్రీ నరసింహారావు బాటి చిరకాలం నిలచేటట్టు చేయవలెనని సూచించారు.

నాగిశెట్టి ఎల్. బి వి. ఫైన్ ఆర్టు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ లంక సుందరరామయ్య తమ సంస్థకు శ్రీ పడ్డి సింహారావుపేరు పట్టులకు అందాలా నేర్పారని, ఆయన పేరిట ఏర్పాటుచేసే సంస్థకు తమ అసోసియేషన్ అన్నివిధాల సహాయ పడగలదని హామీఇచ్చారు.

శ్రీ పువ్వాల కృష్ణ పూర్ణచంద్రరావు వందన సమర్పణం చేశారు. శ్రీ నరసింహారావు శిష్యులు, అభిమానులు సంగీతకచేరి జరిపారు

మార్కాపురంలో అశాంతి స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, జూన్ 24— ఈ నెల 19 వ తేదీ రాత్రి ఎట్టణంలోని ఒక రాజకీయ పార్టీ కార్యకర్త అయిన శ్రీ చిర్రం చిన్న దిన్నెవెంకటసుబ్బయ్యకు చెందిన బట్టల అంగడిని ఎవరో కొందరు దుండగులు లూటీచేసి ఆయన సోదరులకు చెందిన నిటమా ప్రొపరైటరుకు కూడా కొంత నష్టం కలిగించారని తెలుస్తున్నది

ఇందుకు రాజకీయకక్షలు దోహదమై పట్టణ వాసులను ఆందోళనకు గురిచేస్తున్నారు.

ఈ అమానుష ఆల్లరిమూక ఉపద్రవాలు సృష్టిస్తున్నారు.

పట్టణంలో అశాంతి ఎక్కువగా కనిపిస్తుంది.

తెల్లవారేవరకు పోలీసు పోలీసు గస్తీ నిర్వహించారు.

పరిస్థితులు జటిలమవుతున్నాయి.

విద్యుచ్ఛక్తిశాఖ ఉద్యోగులపట్ల కక్ష సాధింపుచర్యలు

రాష్ట్ర సంఘం నిరసన

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

ఏలూరు, జూన్ 24— రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక వర్గ సమావేశం మొన్న ఇక్కడ జరిగినది.

విద్యుచ్ఛక్తి శాఖలో వివిధ ప్రాంతాలలోని సంఘ కార్యనిర్వాహక సభ్యులను, ముఖ్యకార్యకర్తలను జరిపించి చేయడం, కక్షసాధింపు చర్యలు, కార్మిక వ్యతిరేక చర్యలుగా భావించి కార్మిక వివాద చట్టం ప్రకారం తగు చర్యలను తీసుకోవలసిన తీర్మానించారు

కరువుభత్యంలో 50 శాతం జనరల్ ప్రాపిడెంటు ఫండుకింద జమకడుతున్న సొమ్ము బోర్డులోని అధికార ఉద్యోగులకు తిరిగి ఇచ్చినట్లు, సంఘం సభ్యులకుకూడ చేట్లు బోర్డు అధికారులను కోరవలెనని వీరు విన్నయించారు.

రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. కామేశ్వరరావు విద్యుచ్ఛక్తి శాఖలోని కొంతమంది అధికారులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను ఖండిస్తూ, అట్టి వైఖరులను అధికారులు సవరించుకొనకుండే విద్యుచ్ఛక్తిశాఖలో విప్లవే పారిశ్రామిక అశాంతికి దారితీయగలవని హెచ్చరించారు.

కార్యాలయం కార్యదర్శి శ్రీ ఆర్. రామదాసు వందన సమర్పణం చేశారు.

ఏలూరులో శ్రీ తాండ్ర సుబ్రహ్మణ్యం గారికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

ఏలూరు, జూన్ 24— స్థానిక "తెనుగు దర్బార్" ఆధ్వర్యాన మొన్న వై. ఎం. హెచ్ ఎ హాలులో ప్రసిద్ధ నాటక రచయిత, కవి శ్రీ తాండ్ర సుబ్రహ్మణ్యం గారికి సన్మానం జరిగినది. శ్రీమతి ఎ. పూర్ణిమ ప్రార్థన చేశారు. డాక్టర్ కె. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ సామవేదం జానకి రామశర్మ మాట్లాడుతూ శ్రీ తాండ్ర సుబ్రహ్మణ్యం స్వయం ప్రతిభతో నాటకకారుగా పేరు ప్రతిష్ఠలను సంపాదించుకొన్నారని ప్రశంసించారు.

'నటపార్వతులు' శ్రీ పల్లారి వెంకట్రావు మధ్య ప్రసంగిస్తూ శ్రీ తాండ్ర నాటకాలు అందరికీ ప్రమోదం కలిగించేవిగా వున్నాయని, సుప్రసిద్ధ నటులుగా కూడ అయన ఖ్యాతి పొందినవారని అన్నారు.

శ్రీ తాండ్ర సుబ్రహ్మణ్యం తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలను తెలిపి ఇంకా ఎంతగానో కృషిచేసి ఇంకా మంచి నాటకాలను వ్రాయగలనన్నారు.

శ్రీ కె లక్ష్మణరావు వందన సమర్పణతో సన్మాన సభా కార్యక్రమం ముగిసినది

శ్రీ తాండ్ర సుబ్రహ్మణ్యం రచించిన "శ్రీ కృష్ణాంజనేయ యుద్ధం" నాటకాన్ని మద్రాసు శ్రీ కపిలా నాట్యమండలివారు ప్రదర్శించారు.

ఆత్మహత్యకు పోలీసు ఉద్యోగి యత్నం

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

బందరు జూన్ 24— దివి తాలూకా కూచిపూడి పోలీసు స్టేషన్ రైటరు శ్రీ సుబ్బారావు ఆత్మహత్య చేసుకొనడానికి రివాల్వరితో కాల్చుకొన్నట్లు ఇక్కడికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

శ్రీ సుబ్బారావుకు మొన్న ఇక్కడ అస్వస్థతలో చికిత్స... అయితే పరిస్థితి ఎమాదకరంగా వుంటే నిన్న గుంటూరు వంపించారు.

విదేశాల కమ్యూనిస్టులతో నక్సలైట్ల సహకారం

సోంపేట సభలో శ్రీ లచ్చన్న ఆరోపణ

సోంపేట, జూన్ 24 — దేశంపై విదేశ కమ్యూనిస్టుల దాడికి అనుకూలవాతావరణాన్ని సృష్టించడానికే నక్సలైట్లు ఉద్యమం ప్రారంభమైనదని రాష్ట్ర కానసభల ప్రతినిధులు అయినట్లు. ప్రదేశ స్వతంత్రపార్టీ అధ్యక్షులు అయిన శ్రీ గౌతు లచ్చన్న పేర్కొన్నారు.

సోంపేట స్వతంత్రపార్టీ ఆధ్వర్యాన మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ. వివిధ స్థలాలలో గెరిల్లా యుద్ధశిక్షణ నిచ్చేందుకు నక్సలైట్లు రహస్య శిబిరాలను నిర్వహిస్తున్నారని, వారి దుష్కార్యలను ఎదిర్కొనేందుకు గ్రామీణ రక్షణ దళాలను ఏర్పాటు చేయాలని శ్రీ లచ్చన్న చెప్పారు.

రాష్ట్రంలో శాంతి భద్రతల క్షీణస్థితి నక్సలైట్ల వ్యవహారం వల్లనే అని, ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య విద్వేషవాతావరణంనెలకొనడానికి శ్రీబ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గమే కారణమని శ్రీలచ్చన్న ఆరోపించారు.

సభకు మందస మండల అధ్యక్షులు శ్రీ చెందలం రామమూర్తినాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు బసవ సత్యనారాయణ, కె. భీమారావు, లక్ష్మణరావు ప్రభృతులు కూడ ప్రసంగించారు.

పాతపట్నం, కొరసవాడ సరవకోటలలో శ్రీ లచ్చన్న పర్యటన

శ్రీకాకుళం, జూన్ 24— కానసభ్యులు, స్వతంత్రవాది నాయకులు శ్రీ గౌతు లచ్చన్న మొన్న శ్రీకాకుళంజిల్లాలో పాతపట్నం, కొరసవాడ, సరవకోట సందర్శించి జిల్లాలో నక్సలైట్ల దురాగతాలు, ప్రత్యేక తెలంగాణా తదితర పెక్కు సమస్యల గురించి వ్యక్తిగత పార్టీ కార్యకర్తల సమావేశంలో చర్చించారు.

శ్రీ లచ్చన్న వెంట పార్లమెంటు సభ్యులు శ్రీ వి. నరసింహారావు, కానసభ్యుడు శ్రీ సిమ్మా జగన్నాథం, శ్రీ కె. హరికృష్ణ చౌదరి ప్రభృతులు వున్నారు.

నక్సలైట్లను ఎదుర్కొనే నిమిత్తం పేద దళాలవంటి గ్రామ రక్షణ దళాలను ఏర్పరచాలని. పోలీసు దళాలను బలోపేతం గావించాలని సూచించారు.

పాతపట్నం కార్యకర్తల సమావేశానికి ఈ నియోజకవర్గం స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ రక్కాల రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

కోటబొమ్మాళి, నరసన్నపేటలలో జరిగిన బహిరంగసభలలో కూడా శ్రీ లచ్చన్న, పార్లమెంటు సభ్యులు శ్రీ వి. నరసింహారావు, కానసభ్యులు శ్రీ కింజారపు కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

కొత్తగూడెం సమితి గ్రామాలలో ఉగ్రవాదుల దాడి

ముగ్గురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

హైదరాబాద్, జూన్ 24— కొత్తగూడెం సమితి పోతగూడెం గ్రామంలో శ్రీమతి గాజుల కాయమ్మ ఇంటిపై ఇరవై ఆయుధ మందిన నక్సలైట్లు ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి దాడిచేసినట్లు తెలుస్తున్నది.

నక్సలైట్లు ఆ ఇంట్లో 4 వేల రూపాయలు విధ్వంసచేసి నగదు, గుడ్డలు దోచుకొనిపోయి కర్రలు ఇతర ఆయుధాలతో కొట్టగా ఆమె కుమారుడు శ్రీ కాశయ్య, ఆమె ఇద్దరు కుమార్తెలైన గాజుల నాగభూషణం, గాజుల నాగేశ్వరరావు తీవ్రంగా గాయపడినారు. గాయపడిన ఆ ముగ్గురిని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు.

ఈ వారంలో నక్సలైట్లు కారకాలు, గుండేపూడి గ్రామాలపై దాడులు జరిపారు. నక్సలైట్ల విధ్వంసకాండ చర్యలు చందుగోండ్ పర్కిలలో తీవ్రంగా జరుగుతున్నాయి ఆయా గ్రామాలలో ప్రజలు భీతావహులైనారు.

కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ కాశయ్య ప్రజలలో ధైర్యం స్థైర్యతలకు ఆ గ్రామాలలో పర్యటిస్తున్నారు.

'విద్యారంగంలో సంస్కరణలు'

పరిశోధనకు శ్రీ కొంతి కృష్ణమూర్తికి డాక్టరేట్

వరంగల్లు, జూన్ 24— ఇక్కడి ప్రభుత్వోపాధ్యాయ శిక్షణ కళాశాలలో అధ్యాపకులు శ్రీ కొంతి కృష్ణమూర్తి విద్యలో డాక్టరేట్ డిగ్రీ ఇవ్వడానికి బరోడా లోని మహారాజా సాయాజీరావు యూనివర్సిటీ సిండికేట్ తీర్మానించింది.

శ్రీ కృష్ణమూర్తి చేసిన పరిశోధనాంశం "1956-66 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన విద్యా పాలనా సంస్కరణలపై విమర్శనాత్మక అధ్యయనం."

విద్యా పాలనా సంస్కరణల గురించి డాక్టరేట్ స్థాయిలో విద్యా పరిశోధన జరగడం ఇదే ప్రథమమని భావిస్తున్నారు.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను స్వాతంత్ర్యానంతరం చాలా సంస్కరణలను విద్యావ్యవస్థలో తెచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 1956 నుంచి 66 వరకు విద్యా పాలనా రంగంలో పెక్కు సంస్కరణలను ప్రవేశపెట్టారు.

ఇటువంటి పరిశోధనను "అసరేచనల్ రిసెర్చ్" అంటారు.

శ్రీ కృష్ణమూర్తి చేసిన విజ్ఞప్తి మేరకు అధికారులు. అధికారేతరులు చేసిన మూల్యాంకనాలలో పారదర్శకత ఎక్కువగా కానవచ్చినది. కొన్ని సంస్కరణలవల్ల విద్యావేత్తలు, అధికారులకంటె ఎక్కువ విమర్శ వాత్సల్యంగా ఉన్నారు.

తమ పరిశోధన పిదప శ్రీ కొంతి కృష్ణమూర్తి రాష్ట్ర విద్యావ్యవస్థను, యంత్రాంగాన్ని అభివృద్ధిపరచడానికి తగు సూచనలను చేసి. ఈ రంగంలో విద్యాపరిశోధకుల దృష్టిని కేంద్రీకరించవలసిన అంశాల గురించి వివరించారు.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాలను అమలు పరచే నిమిత్తం తమికలపాడు ప్రజలు కోరినంత ఆర్థిక సహాయం చేయాలని అభ్యర్థిస్తూ కేంద్రానికి వెయ్యికిపైగా పందాయితీలు, పందాయతి సమితులు పెక్కు గ్రామాలు పంపినట్లు మద్రాసు వార్త.

మంగళగిరి 'సమితిలో చెరువుల మరమ్మతుల పని

చురుకుగా జరుగుతున్నట్టువార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, జూన్ 24— గుంటూరు జిల్లా మంగళగిరి సమితి ప్రాంతంలో వున్న మొత్తం 19 పేట పాడుదల చెరువులలో 16 చెరువులకు గండుపడినవి పేట చెరమ్మతులకు ప్రభుత్వం లక్ష రూపాయలను మంజూరు చేసినది.

మంగళగిరి నల్ల చెరువు ఎర్ర చెరువులకు రు. 20 వేలు మంజూరు కావడం, పని ప్రారంభం కావడం కూడా జరిగినది.

అత్మకూరుచెరువుకు రు30వేలు మంజూరైనవి ప్రారంభించారు.

ఈ సందర్భంగా 21 వ తేదీన జరిగిన సమావేశానికి సమితి ప్రెసిడెంటు శ్రీఅన్నపురెడ్డి వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించారు. వి. డి. ఓ. శ్రీ ఎం. వెంకటేశ్వరరావు వివిధ అంశాలను ప్రవేశపెట్టి తుపాను బాధితులకు సమితి లక్ష పది వేల రూపాయలను సహాయం చేయవలసి వున్నదని వివరించారు.

సమావేశానికి కానసభ్యులు శ్రీ తులా బండుల నాగేశ్వరరావు హాజరైనారు.

శ్రీయుతులు సుబ్బారెడ్డి, పంటా సుబ్బారావు, రామకృష్ణయ్య శ్రీనివాసరావు, తలమారెడ్డి సహాయ చర్యల విషయంలో తగు శ్రద్ధ తీసుకోవడం లేదని విమర్శించారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం విజయవాడ రాక

విజయవాడ, జూన్ 24— ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం 23 వ తేదీన విశాఖపట్నం నుంచి ఇక్కడకు వచ్చారు.

రేపటివరకు ఆయన ఇక్కడి ప్రభుత్వ అతిథి మందిరంలో వుంటారు.

విశాలాంధ్ర సమైక్యత, ప్రత్యేక తెలంగాణా విషయం గురించి శ్రీ విశ్వనాథం ముఖ్యులతో చర్చిస్తున్నారు.

కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షలకు గైర్ హాజర్

పరీక్షలు వాయిదా వేయని కారణంగా విద్యార్థుల చర్య

("ఆంధ్రజ్యోతి" వార్తలు)

కాకినాడ, జూన్ 24— స్థానిక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులోని మొదటి, చివర సంవత్సరానికి చెందిన 650 మంది విద్యార్థులలో ఏ ఒక్కరూ నిన్న జరగవలసిన పరీక్షలకు హాజరు కాలేదు. పరీక్షలను మరొక మూడు వారాలపాటు వాయిదావేయాలని యూనివర్సిటీ అధికారులకు చేసిన అభ్యర్థనలు నివలం కావడం వల్ల విద్యార్థులు నిరసన తెలుపుతూ ఈ చర్య గైకొన్నారు.

నరసంపేటలో 80 మంది అరెస్టు

వారం రోజుల శిక్షలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసంపేట, జూన్ 24— వరంగల్లు జిల్లా నరసంపేటలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటును కోరుతూ జరుపుతున్న ఆందోళన సందర్భంగా పోలీసులు 20 వ తేదీ నాటికి మొత్తం 80 మందిని అరెస్టు చేశారు.

అరెస్టు చేసినవారిని కోర్టులో హాజరు పరచగా మొబైల్ మేజిస్ట్రేటు వారం రోజుల పాటు శిక్షలు విధించారు. వారిని వరంగల్లు సెంట్రల్ జైలుకు పంపారు.

పిఠాపురం : స్థానిక కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి 1969-70 సంవత్సరానికి ఈ కింది కార్యనిర్వాహక వర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీ కొత్తె వేంకట్రావు ప్రెసిడెంటు, శ్రీ కక్కా రామకృష్ణ కార్యదర్శి, శ్రీయుతులు వై. వి. భద్రం, ఎస్. అప్పారావు, ఎస్. ప్రభాకరరావు, ఎస్. సీతయమ్మ, టొంగు నూకిబాబు సభ్యులు.

తలనొప్పా?

పోగొట్టుటకు ఒకే ఒక సారిడన్ 'టోపు' చాలును!

మీకు హాయి నవోత్సాహములు కూడ కలుగును!

HTA-VT. 600.

ఐజీపిఎం స్ప్రేయర్లు దిగుబడిని పెంపొందిస్తాయి

- మీ పంటలకు ఎక్కువ రక్షణ నిస్తాయి...అయితే, తక్కువ ఖర్చుతో
- దృఢమైన నిర్మాణము ... దీర్ఘకాల మన్నిక
- సులభయంత్రము ... ఏ రైతైనా దానిని నడప వచ్చును
- త్వరగా అరిగిపోయే భాగాలు లేవే లేవు ... నిర్వహణ ఖర్చు అత్యల్పము
- అరిదైన క్రిమి పీడ సంహారములను పిరుపుచేస్తుంది ... తక్కువ శ్రామికముతో ఎక్కువ నైపుణ్యము కన్పరచును

ఇండో-జర్మన్ ప్లాంటేషన్ మెషినరీ కం. లి.
బెంగుళూరు-22
వారి దగ్గర సంప్రదించండి ప్రైయర్ల ప్రతి తయారీదారులు—
పిస్టన్ పంపులు, కవర్ రకపు అన్ని రకాల పంపులు, పీడనము తగ్గించేవి, ఆమ్ము, వర్క్స్ చేయువారు :
రాలిస్ ఇండియా లిమిటెడ్
పెస్టిసైడ్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
(మీ సమీప "రాలీ" డీలరును సంప్రదించండి)

501 ట్రాన్సిస్టర్లు మరియు బహుమతులకు ఒక వినోదకాలం గెలుచుకోండి!

రెక్సోనా

'భారత పరిచయం' వినోద విహారం పోటీ

PHILIPS

త్వరపడండి !
ముందువచ్చిన 501 సరియైన ఎంట్రీలకు, ప్రతిదానికి, ఒక ఫిలిప్స్ బహదూర్ ట్రాన్సిస్టరు సెట్టు!



మొదటి బహుమతి: రెండు వారాల వినోదవాసం-ఇద్దరికి-శ్రీనగర్‌లోని ఒబెరాయ్ ప్యాలెస్ హోటలులో మరియు రు. 10,000/-

రెండవ బహుమతి: ఒక వారం వినోదవాసం-ఇద్దరికి-డార్జిలింగ్‌లోని ఒబెరాయ్ మౌంట్ ఎవరెస్ట్ హోటలులో, మరియు, రు 5,000/-

మూడవ బహుమతి: మూడు రోజుల వినోద వాసం-ఇద్దరికి-కలకత్తాలోని ఒబెరాయ్ గ్రాండ్ హోటలులో, మరియు, రు. 1,000/-

50 కన్సోలేషను బహుమతులు: రాబోయే మీ వినోదకాలానికి రు. 101/- నగదు.

మీ స్వదేశం, మీ కెంత బాగా తెలుసో నిరూపించడానికి ఇది మీకు అవకాశం—మరియు, జీవితంలో ఒక వినోదకాలాన్ని ఆనందించండి ! రెక్సోనా 'భారత పరిచయం, వినోద విహారం పోటీలో పాల్గొనండి.

ఎంతో చౌక! ఎంతో సేపటికి!

ప్రతి రెక్సోనా సైజు టిన్నపై భాగిరం లోపల. భారత దేశపటంలో ఒక భాగంగం అట్ట ముక్క ఉంటుంది. 1,2,3, A B.C. అను గుర్తులు గల్గిన. అది పేడు వేరు భాగములుగల, అది ఎట్టిదో గుర్తించి పంపాలి. మీరు ఇక్కడు పంపాల్సిన దేశపటం తయారుచేయవచ్చు. తదుపరి, మీ రెక్సోనా ఎర్రటి వర్ణ లోపలి ప్రవేశ పత్రంలో, పూరించియుండిన దేశపటాన్ని అతికించండి. తదుపరి, భారతీయులగుటకు మీరు ఎందుకు గర్విస్తున్నారో వివరిస్తూ, ఒక 15 మాటల వాక్యం వ్రాసి, ప్రవేశ పత్రం మాత్రం పంపండి ఈ రోజే మీ ఎర్రటి వర్ణపుటి ప్రవేశ పత్రం తీసుకోండి !

రెక్సోనాతో దిన దినానికీ అతి మనోహరం

హిందుస్థాన్-లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-RX. 2-20 76

ఆకాశవాణి

గురువారం, జూన్ 26

విజయవాడ

357 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు 6.45 సూక్తి ముక్తావళి, 6.50 పాలం పనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 సంస్కృతపాఠం, 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 నాదస్వరం మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు 1.40 సమీక్షలు, 1.50 తెలుగులో వార్తలు, 2.00 వాతావరణ, సూచన ప్రసారసమాప్తి సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామలక్ష్మి 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం, 6.30 చిత్రతరంగిణి 7.00 తెలుగులో వార్తలు, 7.15 వంటసీమలు, 8.00 ఉభయకుశలోపరి 8.15 రేడియో న్యూస్ రీల్, 8.25 గానసుధ 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 తరంగిణి 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జన గణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.30 వందేమాతరం 6.40 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతశిక్షణ, 7.30 సంస్కృతపాఠం, 7.45 గానసుధ, 8.00 హిందీలో వార్తలు, 8.15 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 వ్యవసాయదారులకు, 6.30 బాలవిహార్, 7.00 తెలుగులో వార్తలు 7.15 అలూరి సీతారామరాజు బుర్రకథ, 8.00 మీకు కోరిన పాటలు 8.45 జానపద గేయాలు, 9.00 ఆంగ్లంలో వార్తలు 9.15 గీతమాలిక, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

410.7 మీ (720 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం . మంగళగానం 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.00 వాద్య సంగీతం, 8.45 గీతమంజరి 9.45 సద్యఎకనం, 10.55 ఆంగ్లంలో వార్తలు. 12.00 జానపదగేయాలు, 12.15 వాద్య సంగీతం. 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, సా॥ 6.30 కార్మికుల కార్యక్రమం 6.00 విరామ సంగీతం 6.15 కార్యక్రమవివరణ, 6.30 రూపకం. 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు. 9.00 ఆంగములో వార్తలు 9 25 తీమావు పాడు, 10.30 చిత్రగానం, 11.00 జన గణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.55 వందేమాతరం-మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతమంజరి, 7.30 మద్రాసువేద, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాసువేద. 6.30 మహిళామండలి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి 7.45 చిత్రగానం, 8.15 రేడియో న్యూస్‌రీల్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 డిస్కుంచి రిలే. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

వాతావరణసూచన జనగణమన ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి

238 మీ (1060 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.30 వందేమాతరం 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగంధసంగీత్ మ॥ 2.00 స్వరమంజరి, 2.10 ఉర్దూలో వార్తలు, 2.50 సుగంధసంగీత్, రా॥ 8.00 సుబద్ధసంగీత్, 8.15 రేడియో న్యూస్‌రీల్, 9.00 చిత్రపటాలు, 9.15 ఉర్దూలో వార్తలు. 10.30 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

410.7 మీ (720 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.00 వందేమాతరం . మంగళగానం 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.00 వాద్య సంగీతం, 8.45 గీతమంజరి 9.45 సద్యఎకనం, 10.55 ఆంగ్లంలో వార్తలు. 12.00 జానపదగేయాలు, 12.15 వాద్య సంగీతం. 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, సా॥ 6.30 కార్మికుల కార్యక్రమం 6.00 విరామ సంగీతం 6.15 కార్యక్రమవివరణ, 6.30 రూపకం. 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు. 9.00 ఆంగములో వార్తలు 9 25 తీమావు పాడు, 10.30 చిత్రగానం, 11.00 జన గణమన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలోసైకిళ్లు)

ఉ॥ 6.55 వందేమాతరం-మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీతమంజరి, 7.30 మద్రాసువేద, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాసువేద. 6.30 మహిళామండలి. 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి 7.45 చిత్రగానం, 8.15 రేడియో న్యూస్‌రీల్, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 డిస్కుంచి రిలే. 10.30 ఆంగ్లంల

క్రీడాభిరామం

బాంకాక్‌లో ఆసియన్ బాస్కెట్‌బాల్ పోటీలు

భారత జట్టుకు 15 మంది ఆటగాళ్ళ ఎన్నిక

కోల, జూన్ 24—

బాంకాక్‌లో నవంబర్‌లో జరగనున్న అయిదవ ఆసియన్ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్పులో పాల్గొనే ఇండియా జట్టుకు 15 మంది క్రీడాకారులను బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఎన్నిక చేసింది.

ఏ ఆసియన్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్స్ విన్న ఇక్కడ ముగిసిన వెంటనే ఈ జట్టును ఎన్నిక చేశారు.

ఇదే జట్టు ఆగస్టులో జరిగే సింగపూర్ ఇన్విటేషన్ టోర్నమెంట్‌లో కూడా పాల్గొంటుంది.

జట్టులో ఈ కింది క్రీడాకారులున్నారు. మహ్మదాబాద్, అబ్బాస్ మాంటాసిర్, పద్మకాంతిరెడ్డి (రైల్వేలు) గురుదయాల్ సింగ్, నాథుసింగ్, హరిదత్ (వర్సిటీ) ఎం. పి. రామ్, మోహిందర్, విక్రంసింగ్, జితేంద్ర కుమార్ కటారియా (రాజస్థాన్), ఎ. రాజగోపాల్, ఎస్. ఎ. రంగదేవ్ (మద్రాసు), దర్శన్‌లాల్ (పంజాబ్), జయదేవ్ ఆఖి, ఎం. జగన్నాథన్, మలాం రమాల్ అక్కర్, రసూల్ మహమ్మద్‌కు చెందినవారు కాగా, జగన్నాథన్ బెంగాల్‌కు చెందినవారు.

ఆర్.టి.ఆర్.సి.కి మరొక విజయం

విజయవాడ, జూన్ 24— గోర్డన్ జూబిలీ ఫ్లడ్‌లైట్ అధ్వర్యంలో విన్న ఇక్కడ నిర్వహించబడిన రాజేంద్రప్రసాద్ "ఎ" డివిజన్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో హోరాహోరీయ్యారు. శ్రీమతి వంయుక్తబుల్యా రోడ్డు ఆఫీస్ రిక్రియేషన్ క్లబ్ 4.0 గోల్స్‌తో సౌత్ సెంట్రల్ జోన్‌ను ఓడించింది.

హరి, అన్వార్, లక్ష్మీనారాయణలు గోల్స్ చేశారు.

మెట్రో క్రికెట్ క్లబ్‌కు బెనర్జీ ట్రోఫీ కైవసం

విశాఖ క్రికెట్ ఫలితాలు

విశాఖపట్నం, జూన్ 24— మెట్రో క్రికెట్ క్లబ్ ఇన్నింగ్స్ 23 పరుగులతో బిలాయ్ సీరీ క్రికెట్ క్లబ్ జట్టును ఓడించి, బెనర్జీ మెమోరియల్ ట్రోఫీని కైవసం చేసుకున్నది. ఆర్. పి. గుప్తాకు అర్ రౌండర్ బహుమతి లభించింది. టి. సత్యనారాయణకు ఉత్తమ బౌలర్ బహుమతి లభించింది. టోర్నమెంటు ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా కె సత్యానందను ప్రకటించారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు ప్రధాన అతిథిగా వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. బుల్యా వ్యవహరించారు. శ్రీమతి వంయుక్తబుల్యా బహుమతులు అందజేశారు. తొలుత శ్రీ వి. రమేష్ అహూతులకు స్వాగతం చెప్పారు. శ్రీ వి.ఏ రాజు వివేదిక చదివారు.

స్కోరు వివరాలు: బిలాయ్ జట్టు: 37 (నాగమణి 22, గుప్తా 3 వికెట్లకు 21, శతపతి 5 వికెట్లకు 29). 157 (బన్సా 28, చక్రవర్తి 44, ఎమ్. ఎస్. జోషీ 32, శ్రీ దాసప్ప 28 శతపతి 6 వికెట్లకు 60)

మెట్రో జట్టు: 267 (ఏ. ఆర్. ఎస్. స్వామి 27, రామమూర్తి 30, శంకర్ 55, కె. పి. రాజు 27, గుప్తా 70 నాటౌట్, ఎమ్. కె. జోషీ 4 వికెట్లకు 91)

తెలంగాణాలోని ఆంధ్రుల రక్షణ

శ్రీ హయగ్రీవాచారి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— తెలంగాణాలో నివసిస్తున్న ఆంధ్రులకు భద్రత లేదని, వారి ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని గోదావరి కొండంతదిగా చెబుతున్న వార్తలను నమ్మవలదని, తెలంగాణాలో నివసిస్తున్న ఆంధ్రులు ఈ విషయమై ఎటి ఆందోళన చెందనవసరం లేదని తెలంగాణా పి. పి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి ఒక ప్రకటనలో పునరుద్ఘాటించారు.

ఏమైక్యతావాదులుగా చెప్పబడుతున్నవారు తెలంగాణా ప్రజలకు వ్యతిరేకంగా అట్టి ప్రచారాన్ని ప్రారంభించడం అందులకుగాని, తెలంగాణావారికిగాని శ్రేయస్కరంకాదని ఆయన అన్నారు.

స్థానిక ప్రజలతో వారు తమ గురించి తెలియజేసిన పక్షంలో, వారి అమలకున్న ప్రాణాలకుగాని ఎటి నష్టం జరగబోదని తాను ఆంధ్ర సహోదరులకు ప్రతి తెలంగాణా వ్యక్తి కూడా హామీనివ్వాలని, అది ప్రతివారి బాధ్యత అని ఆయన అన్నారు.

తెలంగాణాలో నివాసమున్న ఆంధ్రులు ఎన్నో అవమానాలకు కష్టనష్టాలకు గురవుతున్నారని ముఖ్యమైన ఆంధ్ర నాయకులు చేస్తున్న ప్రకటనలను ఆయన తీవ్రంగా విమర్శించారు. అట్టి ప్రకటనల వల్ల, ఆంధ్ర తెలంగాణా ప్రజలలో సహోదర భావం నన్నగిలి పోగలదని ఆయన హెచ్చరించారు. ప్రస్తుత ఆందోళన ఆంధ్రులకు వ్యతిరేకం కాదని, ప్రభుత్వంపై మాత్రమే నని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణాలో వుండే ఆంధ్రుల భద్రతకు ఎట్టి ప్రమాదం లేదని ఆయన హామీ ఇచ్చారు.

గుడివాడ, జూన్ 24— ఇక్కడి హైస్కూలు నెంబరులో 25 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు కాలూకా స్వతంత్ర పార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరుగుతుంది. శ్రీ గొట్టు లక్ష్మన్న ప్రభృతులు ప్రసంగిస్తారు. అంతకుముందు మధ్యాహ్నం మూడు గంటలమంది రహదారి బంగాలో కాలూకా పార్టీ కార్యకర్తల సమావేశం జరుగుతుంది.

ప్రత్యేక రాష్ట్రం కోసం సమ్మెల కొనసాగింపు

హుజూర్ నగరులో శ్రీ అమోస్ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, జూన్ 24— నల్లగొండ జిల్లా హుజూరునగరులో విన్న ప్రజాసమితి ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణా ఎన్.జి.ఓల సంఘం అధ్యక్షులు శ్రీ అమోస్ మాట్లాడుతూ అమలుపరచలేని రక్షణలను, కేంద్ర నాయకులు చెప్పే మాటలను నమ్మే కమిటీలను తెలంగాణా ప్రజలు, ఉద్యోగస్తులు నిర్వహించరని, ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు మాత్రమే పరిష్కారమార్గమని వక్కాణించారు.

16 ఆగస్టు నెలలోగా తెలంగాణాలో జరిగిన అన్యాయాలకు ప్రజాభిప్రాయం పెల్లుబికిరాగా, ప్రజాప్రతినిధులుగా చెలామణి అవుతున్న శాసనసభ్యులు వారి కాంక్షతో సమిష్టిజీవనం చేయడం శోచనీయమైన విషయమని, అట్టివారు బహిరంగంగా వచ్చి ప్రజలకు సర్దిచెప్పలేక బాటుమాటున ఉద్యమాన్ని వెన్నుపోటు పొడుస్తున్నారని ఆయన విమర్శించారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ బాబుదేవరావు తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధి కమిటీ సభ్యులై వుండి బ్రాహ్మణ కమిటీ వచ్చిన సమయంలో తెలంగాణాకు జరిగిన అన్యాయాలను వారి ముందు వుంచలేక పోయారని శ్రీ అమోస్ విమర్శించారు.

తెలంగాణా ప్రజాసమితి నాయకులు శ్రీ పద్మనాభం మాట్లాడుతూ ప్రస్తుతం శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం అవసాన దశలో వున్నదని, అది పడిపోక తప్పదని, తెలంగాణా ఏర్పడి తీరుతుందని నుడివారు.

కోదాడు వందయాతీ సమితి అధ్యక్షులు శ్రీ జితేంద్రరెడ్డి ఉపన్యసిస్తూ, ప్రభుత్వ ఆర్థికనిర్వహణను కూడా విమర్శించి విరవధిక సమ్మెను జయప్రద మొనర్చుటకుందుకు ఎన్.జి.ఓ. లను అభినందించి, ప్రజా ఉద్యమంలో తెలంగాణా యావత్తు పాల్గొంటున్నా కేంద్రం మౌఢ్యం చేసుకోనందుకు విమర్శించారు.

హుజూరునగరు సమితి అధ్యక్షులు శ్రీ రాదకొండ విశ్వనాథం హుజూరునగరులో ప్రజాసమితి తరపున సదస్సును జయప్రద మొనర్చినందుకు విద్యార్థులను అభినందించారు. శ్రీ డి. రామరెడ్డికూడా మాట్లాడారు.

వందయాతీ సర్పంచ్ స్థానిక ప్రజా సమితి అధ్యక్షుడు శ్రీ దొంతిరెడ్డి వెంకటరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. తొలుత కవ్వీపాడు శ్రీ పెండ్యాల కోటేశ్వరరావు స్వాగతం పలికారు. ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ కృతజ్ఞతలను తెలిపారు.

సభకు సుమారు రెండువేలమంది ప్రజలు హాజరయారు. సుమారు పది లారీల నిండా మిర్యాలగూడ కోదాడు సూర్యాపేట మొదలయిన ప్రాంతాల నుంచి 'సహృద్భావం' నూతనగా ఉద్యమం కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

హుజూరునగరు వందయాతీ సర్పంచ్, ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ దొంతిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వాన పోస్టాఫీసుముందు విన్న పికెటింగ్ జరిపినందుకు ఎదుగుదు హుజూరు నగరు ప్రజాసమితి సభ్యులను అరెస్టు చేశారు, వారికి కోర్టు వేళ వరకు శిక్ష విధించారు.

ఇదే రోజు సాయంత్రం తిరిగి శ్రీ పెండ్యాల కోటేశ్వరరావు నాయకత్వాన పికెటింగ్ జరిపి అరెస్టు అయారు. ఇందులో ముగ్గురు బాలికలు కూడా పాల్గొన్నారు.

మిర్యాలగూడెంలో అరెస్టులు

హుజూరునగరు, జూన్ 24— మిర్యాలగూడెంలో వదవలేదీ నుంచి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, మున్సిఫ్ మెజిస్ట్రేట్‌కోర్టు ఆఫీసుముందు 19 వ తేదీ వరకు సుమారు ఏడు వందలమంది శాంతియుతంగా, ప్రత్యేక తెలంగాణా కోరుతూ, వెంటనే రాష్ట్రపతి పరిపాలన విధించవలసిని కోరుతూ పెల్లుబికిన ఉత్సాహంతో నినాదాలు ఇచ్చారు. వీరందరినీ అరెస్టు చేశారు.

మిర్యాలగూడెం మొత్తం ఆఫీసులలో నూటికి నూరుపాళ్ళు పాస్‌గెజిటెడు ఉద్యోగులు హాజరుకాకుండా సమ్మెను జయప్రదం కావించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికై మిర్యాలగూడెం మహాస్థాన సంఘం అధ్యర్యాన ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగును 20వ తేదీన దిగ్విజయంగా నిర్వహించారు. జేజేలు పలికారు. శ్రీ కె వెంకయ్య నాయకత్వాన తహసీల్ కార్యాలయం ముందు 53 మంది శ్రీ వి. రాములు నాయకత్వాన ఆర్.డి.ఓ. ఆఫీసు ముందు 42 మంది శ్రీ ఎం. విక్రం నాయకత్వాన మున్సిఫ్ మెజిస్ట్రేటు ముందు 20 మంది పికెటింగులో ద్విగుణీకృతోత్సాహంతో పాల్గొన్నారు. పికెటింగులో పాల్గొన్నవారిని ఆ రోజు సాయంత్రం నాలుగుగంటల వరకు అరెస్టు చేయలేదు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జూన్ 24—

పండి 1 కిలోగ్రాము	435.00
50 గ్రాములు	4.45

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	350.00
పాలకొల్లులో	310.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్టు 75 కి.గ్రా.	—
వెంపట్టు	—

బియ్యం (పాతవి)

అక్కుపట్టు 100 కి. గ్రా	105.00
వెంపట్టు	127.00

అపరాలు

కందులు	88.00
మినుములు	102.00
పెసలు	109.00
శనగలు	—
వేరుశనగకాయ	—
వేరుశనగపప్పు	—
వేరుశనగ నూనె	461.80

మద్రాసు మార్కెట్

మద్రాసు, జూన్ 24—

(కిలోవెయింగ్)

వేరుశనగపప్పు	180.00
వేరుశనగ నూనె	450.00
వేరుశనగ పిండి	49.50
ఆముదం నూనె	295.00

తెలంగాణాలో ఆంధ్ర కుటుంబాలకు రక్షణ లేని స్థితి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఇద్దరు లెజిస్లేటర్ల విమర్శ

హైదరాబాద్, జూన్ 24— తెలంగాణా ప్రాంతంలో ఆంధ్ర కుటుంబాలు పడుతున్న బాధలను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వినిపించ లేక పోవడం దురదృష్టకరమని కాంగ్రెసు లెజిస్లేటరు శ్రీ యాదులు ప్రగడ కొటయ్య, అత్కూరు కోటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజా ప్రతినిధులు పేర్కొనడానికి చాలా కాలాతీతమైందని "కనీసం ఇప్పుడైనా కళ్ళు తెరచి మాతుక కృత్యాంధారి నుంచి ఆంధ్ర సోదరులను రక్షించాలి" అని వీరు కోరారు.

శ్రీ సీతారామ వ్యాయామ కళాశాల

గోపన్నపాలెం, ఏలూరు, పి.గో.జిల్లా అడ్మిషన్స్—1969—70

ఫిజికల్ ఎడ్యుకేషన్ అండర్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (హయ్యర్) కోర్సులో ప్రవేశమునకు రూ. 3-25 M. O. ద్వారా ప్రిన్సిపాల్ గార్కి పంపి ప్రోస్పెక్టస్, అప్లికేషన్ ఫారములు పొందవచ్చును.

పరీక్షాఫలితములు ఆలస్యముగా ప్రకటించుట దృష్ట్యా దరఖాస్తులు రిజిష్టరు చేయించుకొనుటకు లోగడ ప్రకటించిన ముగింపు తేదీ 1969 జులై 7వ తేదీ వరకు పొడిగించడమైనది.

ఐ. పుల్లయ్యనాయుడు, ప్రిన్సిపాల్.

A TREE IS KNOWN BY ITS FRUIT

వాణీ ట్యుటోరియల్ కాలేజీ

హాస్పిటల్ రోడ్డు—రామానాయుడుపేట—మచిలీపట్నం

1966 మార్చి మెట్రిక్ పరీక్షలో ఆంధ్ర యూనివర్సిటీ ఫస్టును సంపాదించిన విద్యాసంస్థ

పునఃప్రారంభము: 2-6-1969

1969 మెట్రిక్ మార్చి ఫలితములు — 78%

(2 ఫస్టుక్లాసులు, 6 సెకండు క్లాసులతో)

ఫస్టుక్లాసులు: 6348, 6512 :: సెకండు క్లాసులు: 6655, 6578 6325, 6527, 6660, 6565.

1968 S. S. L. C. అక్టోబరు ఫలితములు— 85%

ఈ క్రింది పరీక్షలకు తర్ఫీదు ఇవ్వబడును

1. మెట్రిక్ (మార్చి అండ్ సెప్టెంబరు) 2. ఎస్ ఎస్ ఎల్ సి. (అక్టోబరు) 3. vii క్లాసు (అక్టోబరు) 4. X తరగతి (అక్టోబరు) 5. మెట్రిక్ చిన్న తరగతులు: జూనియర్ అండ్ సీనియర్—జూనియర్ (అనగా 1 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు గల కోర్సు.) 6. ఆఫీసులందు పనిచేయువారికి మెట్రిక్ రాత్రి తరగతులు. 7. కాన్వెంటు పిల్లలకనువరించి అక్షరాభ్యాసము నుండి మెట్రిక్ వరకు గల అన్ని తరగతులు. 8. మెట్రిక్ పరీక్షకు ఇంగ్లీషు మీడియం. 9. హైస్కూళ్ళలో 9, 10 తరగతులు చదువు విద్యార్థులకు ప్రత్యేక టుట్యోరియలు. 10. మెట్రిక్ పరీక్షకు ప్రత్యేక తరగతులు.

మా కాలేజి ప్రత్యేకతలు:

1. దినమూకు 9 పరిగంటలు ఉ॥ 6 నుండి 11.30 వరకు, మ॥ 2 నుండి 5.30 వరకు. 2. బాలికలకు ప్రత్యేక వాతావరణం. ప్రత్యేక హాస్టలు వసతులు వీరికి దినమునకు 7 పరిగంటలు మాత్రమే 3. బాలురకు హాస్టలు వసతులు. రాత్రులందు వీరిని కట్టుదిట్టముగా ఉపాధ్యాయులు దగ్గరుండి చదివించు ఏర్పాటు. 4. లేబరేటరీ వసతులు. 5. పిల్లలకు తమ తమ ప్రతి పరీక్షలు (Daily Slip Tests) మరియు (Weekly Written Tests.) 6. నెలవారి పరీక్షలు. నెలవారి ప్రోగ్రెసు కార్డులు.

ప్రిన్సిపాల్: పి. ఎస్. మూర్తి.

N. B: 1, 9, 10 తరగతులు చదివినవారు మెట్రిక్ పరీక్షకు 1 సం॥ లోపే హాజరు కావచ్చును. 2, 7, 8 తరగతులు చదివినవారు మెట్రిక్ పరీక్షకు 2 సం॥ లోపే హాజరు కావచ్చును. 3, 5, 6 తరగతులు చదివినవారు మెట్రిక్ పరీక్షకు 3 సం॥ లోపే హాజరు కావచ్చును.

ప్రకటన

అతి స్వల్ప పెట్టుబడితో పరికొత్త బ్రాకెట్లు, విథిన్ తీవులు, ఎంబసిడర్, ఏయిట్, స్టాండర్డు హెరాల్డు కార్లను సులభ వాయిదాలపద్ధతిని పొందండి: పూర్తి వివరములుగల ప్రాస్పెక్టసును పొందకోదువారు రు. 1.50 మనియార్డరుద్వారా ఈ దిగువ ఎడ్రసుకు వ్రాయండి.

మేనేజింగ్ పార్టనర్,
విజయా మోటార్ ఫైనాన్స్ కార్పొరేషన్,
(Reg. No. 907/69)
మెయిన్ రోడ్, నర్సాపురం, (పశ్చిమ గోదావరిజిల్లా).

ప్రజలు పత్రికలు మెచ్చిన నవరస భరితమైన చిత్రం నేడే చూచి ఆనందించండి!

శ్రీరాజ్ ఆర్ట్ ఫిలింస్ వారి సమర్పించు

చిత్రకుటుంబం

దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు నిర్మాత: వి.కె.పి.సుంకవల్లి

నవరసం

ఆంధ్ర-సీడెడ్: విజయా. ✻ నైజాం: ఉషాఫిలింస్.

డన్‌లప్ పరిశోధనల బంగారుపంట

సరికొత్త డన్‌లప్ ప్లస్ బార్



సరికొత్తదైన డన్‌లప్ ప్లస్ బార్ టైరును వివిధ దశలలో కూలంకషంగా పరీక్షించటం జరిగింది. బహుదూరపు ప్రయాణాలకు ప్రశాంతమైన పయనానికి, అదనపు మైలేజీకి, ఎక్కువ బరువులు మోయగల దివ్యమైన నైలాన్ (అక్కు టైరు అదేనని పరీక్షలో) రూఢి అయింది.

(గొప్ప నరకుమాత్రమే గలదు.)

క్రొత్త అవధిమీత బరువులకు దృఢమైన కేసింగు

సరికొత్త డన్‌లప్ ప్లస్ బార్ అంతర్భాగం. సరికొత్త తరహా కలది. ప్రతి పైలరోను అదనపు బరువులు మోస్తూ, అలాంటివి అనంతకాలమైన పైన్న పడుచుండగలిగేందుకు అవసరమైన గట్టి పునాదులు ఒక దృఢమైన కేసింగ్ ద్వారా లభించుచున్నవి. దీనివలన ఎక్కువ రీట్రెడ్‌లకుకూడా అవకాశం వున్నది.

అదనపు మైలేజీకి అనువైన ట్రెడ్ స్వరూపం

డన్‌లప్ పరిశోధనల మూలంగా, సరికొత్త డన్‌లప్ ప్లస్ బార్‌లోని ట్రెడ్ పద్ధతి మరో అడుగు ముందుకు వెళ్లింది. వరదనుగా వుండే యీ స్వరూపంవలన యింకా మంచి తంత్రులు, ఎక్కువ రక్షణ, ఎక్కువ మైలేజీ రాగలుగుతాయి.

పరీక్షకు నిల్చిన ఉత్తమ నైలాన్ టైరు

ఎన్నో పద్ధతుల్లో సరికొత్త డన్‌లప్ ప్లస్ బార్‌ని విజయవంతంగా పరీక్షణ చేయటం జరిగింది. ప్రయోగశాలలోను, కర్మాగారాలలోను పది లక్షల మైళ్ళమేరకు రోడ్డుమీదను యీ పరీక్షలు జరిగాయి. ఈనాడు డన్‌లప్ ప్లస్ బార్ ఒక దివ్యమైన నైలాన్ (అక్కు టైరు అని యీ పరీక్షలు రూఢి చేశాయి.

సరికొత్త డన్‌లప్ ప్లస్ బార్ — ఈనాటి, పరీక్షలలో నెగ్గిన దివ్యమైన నైలాన్ టైరు!

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Naral Venkateswara Rao.